

బానిసత్వం అనుభవిస్తున్న ఆర్టీసీ కార్మికులు




అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..



WANTED రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్

Cell:9701249103



సంపుటి - 2 సంచిక -27 బుధవారం 26 మార్చి 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -8 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts


## పీఎం కిసాన్ అనర్హుల నుంచి రూ. 416 కోట్లు రికవరీ






అనర్హుల ఏరివేతకు సంబంధించి చర్యలు చేపడుతున్న కేంద్ర ప్రభుత్వం

ఆధార్, ఆదాయపుపన్ను, ఆర్థిక మంత్రిత్వ శాఖల సమాచారంతో అనర్హుల ఏరివేత కార్యక్రమం

ఐటీ చెల్లింపుదారులు, ప్రభుత్వఉద్యోగుల నుంచి రికవరీ

2లో

# స్పీకర్‌దే నిర్ణయం

## ఎంఎల్ఎల ఫిరాయింపుపై సుప్రీంకోర్టు

గతంలో ఉన్నత ధర్మాసనాల తీర్పులను ఎలా తిరిగి రాయగలమని ప్రశ్న

పార్టీ ఫిరాయింపులకు వార్షికోత్సవం పూర్తి అయిందంటూ దెప్పిపొడుపు

తదుపరి విచారణ ఏప్రిల్ 2 వ తేదీకి వాయిదా



న్యూఢిల్లీ,మార్చి25(జర్నలిస్ట్ వార్త): తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ విచారణను సుప్రీం కోర్టు ఏప్రిల్ 2కు వాయిదా వేసింది. విచారణ సందర్భంగా సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. గతంలో ఫిరాయింపుల వ్యవహారాల్లో ముగ్గురు, ఐదుగురు రాజ్యాంగ ధర్మాసనాలు చర్య తీసుకునేందుకు తగిన సమయం అని చెప్పలేదని.. అలాంటప్పుడు వాటిని కాదని తామెలా వెళ్లగలమని సుప్రీం ప్రశ్నించింది. ఉన్నత ధర్మాసనాల తీర్పులను తిరిగి ఎలా రాయగలం అంటూ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం.. పిటిషనర్ల తరపు న్యాయవాదులను ప్రశ్నించింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు సంబంధించి అనర్హత పిటిషన్లపై సుప్రీం కోర్టులో మంగళవారం విచారణ జరిగింది. జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తరవున సీనియర్ న్యాయవాది అరియామా వాదనలు వినిపిస్తున్నారు. ముగ్గురు ఎమ్మెల్యేపై వేరు వేరుగా ఫిర్యాదు చేసినా స్పీకర్ స్పందించలేదని.. నోటీసు కూడా ఇవ్వలేదన్నారు. ఒక ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ తరపున లోకసభ ఎన్నికల్లో పోటీ- చేసి ఓడిపోయారని దానం నాగేందర్ గురించి ధర్మాసం దృష్టికి తీసుకొచ్చారు న్యాయవాది. ఆ తర్వాత కూడా బీఆర్ఎస్‌లోనే ఉన్నామంటున్నారని తెలిపారు. ఫిర్యాదులపై ఏం చేస్తారో... నాలుగు వారాల్లో షెడ్యూల్ చేయమని మాత్రమే హైకోర్టు గతంలో ఆదేశాలు ఇచ్చిందని.. అయినప్పటికీ స్పీకర్ పార్టీ మారిన వారికి నోటీసులు ఇవ్వలేదన్నారు.

మిగతాది 2లో...

## ప్రసాదంపై జీఎస్టీ రద్దు



: ప్రకటించిన నిర్మలా సీతారామన్

రెండో విడత బడ్జెట్ సమావేశాల్లో భాగంగా ఆర్థిక బిల్లు 2025పై చర్చ

ఆలయాలు, ప్రార్థనా మందిరాల్లో విక్రయించే ప్రసాదాలకు జీఎస్టీ వర్తించబోదని వెల్లడి

ఆన్‌లైన్ ప్రకటనలపై ఈక్వలైజేషన్ లెవీ/డిజిటల్ పన్నును రద్దు చేయనున్నట్లు వెల్లడి

2లో

## జమిలి ఎన్నికలపై ఏర్పాటైన జేపీసీ గడువు పొడిగింపు



రాజ్యాంగ సవరణ బిల్లుపై అధ్యయనంకు జేపీసీ ఏర్పాటు

ఏప్రిల్ 4వ తేదీతో ముగియనున్న జేపీసీ కాలపరిమితి

గడువు పొడిగిస్తూ తీర్మానం ప్రతిపాదించిన బీజేపీ ఎంపీ పీపీ చౌదరి

వర్షాకాల సమావేశాల చివరి వారంలో తొలి రోజు వరకు గడువు

2లో

## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

ముగ్గురు మావోయిస్టులు హతం

మృతుల్లో అగ్రనేత సుధాకర్అలియాస్ సుధీర్

ఆయనస్వస్థలం వరంగల్ జిల్లాలోనితర్లపల్లి



2లో.

## విద్యారంగంపై తీవ్ర నిర్లక్ష్యం

రిక్రూట్‌మెంట్లు పెరిగినా..డ్రాపౌట్స్ పెరగడమేమిటి

ప్రభుత్వ తీరును నిలదీసిన బిజెపి ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి

తమ హయాంలో విద్యావ్యవస్థను పటిష్టం చేశామన్న హరీశ్ రావు



హైదరాబాద్,మార్చి25(జర్నలిస్ట్ వార్త): టీచర్ల రిక్రూట్‌మెంట్ జరిగినా.. ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాప్ ఔట్స్ పెరగడం ఏమిటని తెలంగాణ అసెంబ్లీలో బీజేపీ ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి ప్రభుత్వ విద్యా వ్యవస్థపై తీవ్ర విమర్శలు చేశారు. బడ్జెట్ పద్దలుపై అసెంబ్లీలో చర్చ సందర్భంగా వాడీవేడి చర్చ సాగింది. బీఆర్ఎస్ ప్రభుత్వం 26 వేల మందిని మాత్రమే రిక్రూట్ చేసిందని, ఇక కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే క్రెడిట్ తీసుకుంటుందని రాకేశ్ రెడ్డి విమర్శించారు. అంతమందిని రిక్రూట్ చేశారని చెబుతున్నారు. కానీ గతంలో ఒక్కటే కాలేజీ ఉండేది. ఇప్పుడు 100కు పెరిగాయి. కానీ ప్రభుత్వ విద్యా వ్యవస్థలో మౌలిక సదుపాయాలు ఇంకా గణనీయంగా అభివృద్ధి చెందలేదని ఆయన అన్నారు.

మిగతాది 2లో...

## రైతుల ఖాతాల్లో రూ.500కోట్లు

మంగళవారం ఒకరోజే రూ. 200కోట్లుజమ



హైదరాబాద్ : రైతులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. 3 ఎకరాల నుండి 4 ఎకరాల లోపు రైతులకు రైతు భరోసా నిధులు రూ. 500 కోట్లు విడుదల చేసింది. మంగళవారం ఒక్కరోజే రూ. 200 కోట్లు రైతుల ఖతాల్లో జమచేసింది. మరో రెండు రోజుల్లో నాలుగు ఎకరాల వరకు రైతు భరోసా పూర్తి చేయనుంది. ఆ తర్వాత 4 నుంచి 5 ఎకరాల వరకు రైతుల ఖాతాల్లో జమచేయనున్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం మొత్తం 54 లక్షల 74 వేల రైతులకు రూ. 4,666.57 కోట్లు రైతు భరో సా నిధులు విడుదల చేసింది.

# అసెంబ్లీలో లిక్కర్ లొల్లి

## మంత్రి శ్రీధర్‌బాబు, మాజీ మంత్రిప్రశాంత్‌రెడ్డి మధ్య వాగ్యుద్ధం

బెల్టుతీయాలన్న ప్రశాంత్‌రెడ్డి

ఆదాయంకోసం అడ్డగోలుగా లిక్కర్ ధరలుపెంచుతున్నారని ఆరోపణ

రేషన్‌షాపుల్లో లిక్కర్ విక్రయించిన చరిత్రమీదని మంత్రి శ్రీధర్‌బాబు ఫైర్

బెల్టు షాపులను పెట్టిందే నాటిబిఆర్ఎస్ ప్రభుత్వమనిప్రత్యారోపణ లిక్కర్ అమ్మకాలనునాలుగింతలు పెంచిన ఘనత బిఆర్ఎస్‌దే : మంత్రి జూపల్లి



హైదరాబాద్:వమార్చి25(జర్నలిస్ట్ వార్త): కొత్త మద్యం పాల సీ, బెల్టు షాపుల నిర్వహణపై అసెంబ్లీలో వాడీవేడి చర్చ జరిగింది. దీనిపై మంత్రి శ్రీధర్ బాబు, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం పెంచుకునేందుకు లిక్కర్ రేట్లు అడ్డగోలుగా పెంచుతోందని, కొత్త మద్యం పాలసీని వెంటనే విత్ డ్రా చేసుకోవాలని మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు.

మిగతాది 2లో...



## ఎస్ఎల్‌బీసీ ఘటనలో మరో మృతదేహం లభ్యం



మహబూబ్‌నగర్,మార్చి25(జర్నలిస్ట్ వార్త): ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో గత ఫిబ్రవరి 22న టన్నెల్ నందు ప్రమాదం జరుగగా ఎనిమిది మంది కార్మికులు, ఇంజనీర్లు, మిషన్ ఆపరేటర్లు చిక్కుకొని జలసమాధి అయ్యారు. ప్రమాదం జరిగిన నాటి నుంచి పలు రెస్క్యూ టీంలు రేయింబవళ్లు వారి ఆచూకీం కోసం పనిచేస్తున్నాయి.

మిగతాది 2లో...

# పీఎం కిసాన్ అనర్హుల నుంచి రూ. 416 కోట్లు రికవరీ

న్యూఢిల్లీ,మార్చి25(జర్నలిస్ట్ వార్త):
పీఎం కిసాన్ సమ్మాన్ నిధి అనర్హుల నుంచి రూ. 416 కోట్లు రికవరీ చేసినట్లు కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ వెల్లడించారు. ఈ పథకంలో అనర్హుల ఏరివేతకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోంది. ఈ నేపథ్యంలో లోక్‌సభలో సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆయన లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.పీఎం కిసాన్ పథకం ద్వారా అర్హులైన రైతులకు ఏడాదికి రూ. 6 వేలను మూడు విడతల్లో కేంద్ర ప్రభుత్వం అందిస్తోంది. 2019లో ఈ పథకం ప్రారంభం కాగా, ఇప్పటి వరకు 19 విడతల్లో రూ. 3.68 లక్షల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. ఈ పథకం ప్రారంభంలో స్వీయ ధృవీకరణ ఆధారంగా లబ్ధిదారుల పేర్ల నమోదుకు అనుమతించారు. ఇప్పటికే 100 శాతం ఆధార్ సీడింగ్ పూర్తి చేయగా, ఆధార్, ఆదాయపన్ను శాఖ, ఆర్థిక మంత్రిత్వ శాఖల వద్ద ఉన్న సమాచారంతో అనర్హులను ఏరివేసే కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు.ఈ క్రమంలో ఐటీ చెల్లింపుదారులు, ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, చట్టబద్ధ పదవుల్లో ఉన్నవారు ఈ పథకం కింద లబ్ధిపొందితే వారి నుంచి రికవరీ చేయాలని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు సూచించింది. ఈ పథకం ద్వారా లబ్ధి పొందే రైతుల కోసం రిజిస్ట్రేషన్ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, పీఎం కిసాన్ ఆన్‌లైన్ పోర్టల్‌లో స్వయంగా రిజిస్టర్ చేసుకోవచ్చని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి తెలిపారు.

# ప్రసాదంపై జీఎస్టీ రద్దు

న్యూఢిల్లీ,మార్చి25(జర్నలిస్ట్ వార్త):
జీఎస్టీ నుండి ఆలయ ప్రసాదాలను మినహాయిస్తున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. పార్లమెంటు బడ్జెట్ సమావేశాల సందర్భంగా లోక్‌సభలో ఆర్థిక బిల్లు 2025పై జరిగిన చర్చలో ఆమె ఈ ప్రకటన చేశారు.ఈ సందర్భంగా ఆమె పలు కీలక విషయాలను వెల్లడించారు. దేవాలయాలు, ప్రార్థనా మందిరాల్లో విక్రయించే ప్రసాదాలపై జీఎస్టీ వర్తించదని ఆమె స్పష్టం చేశారు.అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితులలో నెలకొన్న అనిశ్చితిని తొలగించే క్రమంలో ఆన్‌లైన్ ప్రకటనలపై విధిస్తున్న ఈక్వలైజేషన్ లెవీ/డిజిటల్ పన్నును రద్దు చేయనున్నట్లు ఆర్థిక మంత్రి తెలిపారు. లోక్‌సభలో ఆర్థిక బిల్లు 2025కి ప్రతిపాదించిన 59 సవరణల్లో ఇది కూడా ఒకటి.

### మొత్తం 35 సవరణలకు అనుమతి

# లోక్‌సభలో ఫైనాన్స్ బిల్లుకు ఆమోదం

న్యూఢిల్లీ, మార్చి25(జర్నలిస్ట్ వార్త): ఆన్ లైన్ ప్రకటనలపై 6 శాతం డిజిటల్ పన్నును రద్దు చేయడంతో పాటు 35 ప్రభుత్వ సవరణలతో ఫైనాన్స్ బిల్లు 2025ను లోక్ సభ ఆమోదించింది. దీంతో బడ్జెట్ ఆమోదం పక్రియ లోక్‌సభలో పూర్తయింది.ఇక రాజ్యసభలో ఫైనాన్స్ బిల్లు పై చర్చ జరగనున్నది. రాజ్యసభ కూడా ఆమోదిస్తే 2025-26 బడ్జెట్ ఆమోదం పక్రియ పూర్తయినట్లే.. 2025 ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమయ్యే ఆర్థిక సంవత్సరానికి కేంద్రం స్పాన్సర్ చేస్తున్న పథకాలకు రూ 5,31,850.21 కేటాయించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ కేటాయింపు రూ. 4,15,356.25 కోట్లు-మాత్రమే. కేంద్ర ప్రభుత్వ రంగ పథకాలకు ఈ ఆర్థిక సంవత్సరంలో రూ. 16.29 లక్షల కోట్లు- కేటాయించారు. కొత్త ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రాల వాటా, గ్రాంట్లు-, రుణాలు, కేంద్రం ప్రాయోజిత పథకాల కింద విడుదల చేసే మొత్తంతో సహా రాష్ట్రాలకు బదిలీ అయ్యే నిధులు రూ. 25,01,284 కోట్లు-. అలాగే 2025-26 ఆర్థిక సంవత్సరానికి ద్రవ్యలోటు- 4.4శాతంగా అంచనా వేస్తున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యలోటు- 4.8 శాతంగా అంచనావేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో స్థూల జాతీయ ఉత్పత్తి (జిడిపి) రూ. 3,56,97,923 కోట్లు-గా అంచనా వేశారు. జాతీయ గణాంక సంస్థ విడుదల చేసిన ఈ ఆర్థిక సంవత్సరానికి సవరించిన అంచనాల ప్రకారం జిడీపీ రూ. 3,24,11,406 కోట్లు-. అంటే కొత్త ఆర్థిక సంవత్సరంలో జిడిపీ 10.1 శాతం ఎక్కువగా ఉంటుందని అంచనా.

# జమిలి ఎన్నికలపై ఏర్పాటైన జేపీసీ గడువు పొడిగింపు

న్యూఢిల్లీ, మార్చి25(జర్నలిస్ట్ వార్త):
జమిలి ఎన్నికల కోసం ఏర్పాటు చేసిన సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) కాలపరిమితిని పెంచేందుకు లోక్‌సభ అంగీకరించింది. జమిలి ఎన్నికల కోసం లోక్‌సభలో ప్రవేశపెట్టిన రాజ్యాంగ సవరణ బిల్లుపై అధ్యయనం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం జేపీసీని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. తాజాగా, బీజేపీ ఎంపీ పీపీ చౌదరి ప్రతిపాదించిన గడువు పెంపు తీర్మానానికి సభ ఆమోదం తెలిపింది. రాబోయే వర్షాకాల సమావేశాల చివరి వారంలో తొలి రోజు వరకు గడువును పొడిగించింది.39 మంది ఎంపీలతో ఏర్పాటు చేసిన జేపీసీ కమిటీ ఈ బిల్లును అధ్యయనం చేస్తోంది. ఇందులో లోక్‌సభ నుంచి 27, రాజ్యసభ నుంచి 12 మంది సభ్యులు ఉన్నారు. వాస్తవానికి ఈ కమిటీ కాలపరిమితి ఏప్రిల్ 4న ముగియనుంది. ఈ బిల్లుపై చేయాల్సిన పని ఇంకా మిగిలి ఉందని అధికార వర్గాలు వెల్లడించిన నేపథ్యంలో జేపీసీ గడువు పొడిగించే తీర్మానానికి లోక్ సభ ఈరోజు ఆమోదం తెలిపింది.

# ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

దుమ్ముగూడెం: చత్తీస్‌గఢ్ రా ష్ట్రం, బీజాపూర్, దంతెవాడ జిల్లా ల సరిహద్దు ల్లో మంగళవారం ఉదయం ఎన్‌కౌంటర్ చో టు చేసుకుంది.



ఈ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టుల హతమయ్యారు. మృతుల్లో మా వోయిస్టుల సౌత్ జోన్ సెంట్రల్ కమిటీ సభ్యు డు (ఎస్‌జడ్‌సిఎం), మా వోల అగ్రనేత అంకేసరపు సారయ్య అలియాస్ సుధాకర్ అలియాస్ సుధీర్ అలియా స్ అలియాస్ సోన్నాయి అలియాస్ మురళి (58)కూడా ఉన్నారు. తెలంగాణలోని వరంగల్ జిల్లాలోని తర్లపల్లికి చెందిన సుధాకర్‌పై రూ.25 లక్షల రివార్డు ఉంది. నిఘా వర్గాల పక్కా స మాచారం మేరకు ఇంద్రావతి నది తీరాన భా రీ సంఖ్యలో మావోయిస్టులు ఉన్నారన్న సమాచారంతో రెండుజిల్లాలకు చెందిన సిఆర్‌పిఎఫ్, డిఆర్‌జి సంయుక్త బలగాలు 500 మందితో కూంబింగ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో భద్రతా కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. ఈ సందర్భంగా మావోల మృతదేహాలతో పాటు ఐఎన్ఎస్ఎఎస్ రైఫిల్స్, భారీఎత్తున పేలుడు పదార్థాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఎదురుకాల్పులు జరిగిన ప్రాంతంలో సెర్చింగ్ ఆపరేషన్ కొనసాగుతోందని దంతెవాడ ఎస్‌పి గౌరవ్ రాయ్, ఏఎస్‌పి ఆర్‌కె బర్మాన్ తెలిపారు. సెర్చింగ్ ఆపరేషన్ ముగిసిన అనంతరం చనిపోయిన మావోయిస్టుల మృతదేహాల గుర్తింపు ప్రక్రియ చేపడతామని డిఐజి కమ్లోచన్ కశ్యప్ తెలిపారు. ఇదిలావుండగా, ఈ నెల 20న భారీ ఎన్‌కౌంటర్‌లో బీజాపూర్ కాంకేర్ జిల్లాలోని 30 మంది మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఏడాది ఇప్పటివరకు చోటుచేసుకున్న పలు ఎన్‌కౌంటర్లలో 90 మందికి పైగా నక్సల్స్ మృతి చెందారు.

# విద్యారంగంపై తీవ్ర నిర్లక్ష్యం

(మొదటి పేజి తరువాయి)
ఆయన తన ప్రసంగంలో విద్యా వ్యవస్థలో ఏర్పడిన లోపాలను ఎత్తిచూపారు. పదేళ్లలో 6,000 ప్రభుత్వ స్కూళ్లు మూతపడ్డాయని, గత ఏడాది లోపలే 1,800 స్కూళ్లు మూతపడిన విషయం గమనార్హమని చెప్పారు. అప్పుడు బంగారు తెలంగాణ అని చెప్పారు, ఇప్పుడు వజ్రాల తెలంగాణ అంటున్నారు. కానీ విద్యా రంగం మాత్రం దిగజారిపోతోంది. 1931 ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు లేకుండా ఉన్నాయి. ఇన్ని వేల కోట్ల బడ్జెట్ పెట్టినా పరిస్థితి మారడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ స్కూళ్లపై ప్రజలు నమ్మకం కోల్పోతున్నారు. స్కూళ్లలో ఒకటే బాత్రూం ఉంటుంది, అక్కడ పందులు తిరుగుతాయి. ఇలాంటి పరిస్థితుల్లో పిల్లలు ఎలా ప్రభుత్వ స్కూళ్లలో చదవగలరని అన్నారు. తల్లిదండ్రులు అప్పు చేసి ప్రైవేట్ స్కూళ్లకు పంపించాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందో ఆలోచించాలని పైడి రాకేశ్ రెడ్డి అన్నారు. విద్యాశాఖ సీఎం వద్ద ఉంది. కానీ సీఎం దగ్గర చాలా పనులు ఉంటాయి. కాబట్టి ఈ శాఖను మరొకరికి అప్పగిస్తే మంచిది. ప్రభుత్వ పాఠశాలల పరిస్థితిని మెరుగుపరిచే బాధ్యత ప్రభుత్వంపై ఉంది. లేకపోతే డ్రాప్ ఔట్స్ సంఖ్య ఇంకా పెరుగుతుందని ఎమ్మెల్యే సూచించారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి సీనియర్ సభ్యుల సూచనలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ స్కూళ్లలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, రి-టైర్డ్ ఆఫీసర్ల సహాయంతో పాఠశాలల నిర్వహణను మెరుగుపర్చాలన్నారు రాకేశ్ రెడ్డి. స్కూళ్లకు కాంపౌండ్ వాల్, శుభ్రమైన వసతులు కల్పించాలని, బడ్జెట్ కేటాయింపులను స్పష్టంగా ప్రజలకు తెలియజేయాల న్నారు. ఇకపోతే ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారాలకు అసెంబ్లీలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు కౌంటర్ ఇచ్చారు. తాము ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేదని నిరూపించగలవా అని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుకు హరీశ్ రావు సవాల్ విసిరారు.బీఆర్ఎస్ హయాంలో ఒక్క టీచర్ పోస్టు భర్తీ జరగలేదని మంత్రి శ్రీధర్ బాబు సత్యదూరం మాటలు మాట్లాడారు. నేను ఛాలెంజ్ వేస్తున్నా.. బీఆర్ఎస్ హయాంలో 26 వేల ఉపాధ్యాయ నియామకాలు జరిగాయి.. 8 వేల ఉద్యోగాలు పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా, మరో 18 వేల ఉద్యోగాలు గురుకులాల్లో నియామకాలు చేసినం. 26 వేల టీచర్ పోస్టులను భర్తీ చేస్తే ఒక్కటి కూడా భర్తీ చేయలేదని శ్రీధర్ బాబు మాట్లాడడం సరికాదు. ఇక రెండో విషయానికి వస్తే.. ఎన్ని స్కూళు మూతపడ్డాయని మా సబితక్క అడిగితే.. 79 స్కూల్స్ తెరిపించామని బాగానే చెప్పారు. కానీ కాంగ్రెస్ పాలనలో మూతబడ్డ 1913 స్కూళ్ల సంగతి ఎందుకు మాట్లాడరని అడుగుతున్నానని మంత్రి శ్రీధర్‌బాబును హరీశ్‌రావు ప్రశ్నించారు.

# స్పీకర్‌దే నిర్ణయం

(మొదటి పేజి తరువాయి)
సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసి.. విచారణ సందర్భంగా ధర్మాసనం కొన్ని వ్యాఖ్యలు చేసిన తర్వాతే నోటీ-సు ఇచ్చారన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి 13న మూడు వారాల్లో రి÷-లపై ఇవ్వాలని స్పీకర్ నోటీసు ఇచ్చారన్నారు. ఇప్పటికి మూడు వారాలు అయ్యిందని.. ఆ మూడు వారాలు, నోటీ-సులు ఎటు-వెళ్లాయో తెలీదని కౌశిక్ రెడ్డి న్యాయవాది తెలిపారు. తాము ఫిర్యాదు చేసి దాదాపు ఏడాది పూర్తి అయిందని.. ఇప్పటికీ స్పీకర్ షెడ్యూల్ కూడా చేయలేదని న్యాయవాది సుందరం కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అయితే పార్టీ ఫిరాయింపులకు వార్షికోత్సవం అయ్యిందా అని న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ నవ్వుతూ చెప్పారు. స్పీకర్ క్వాషి జ్యూడిషియరీ అధికారాలతో ఉన్నారని.. రాజ్యాంగ పరిరక్షణకు కట్టు-బడి ఉండాలని.. రాజ్యాంగం కల్పించిన హక్కులు, అధికారాలను కూడా పరిరక్షించాల్సిన బాధ్యత స్పీకర్‌పై కూడా ఉందని న్యాయవాది సుందరం తెలిపారు. ఒకవేళ అది జరగడం లేదు అని భావిస్తే హైకోర్టు, సుప్రీంకోర్టును ఆశ్రయించడానికి కూడా రాజ్యాంగం అవకాశం కల్పించిందన్నారు. అలాంటి సందర్భంలో.. రాజ్యాంగ పరిరక్షకులుగా కోర్టులు జోక్యం చేసుకోవచ్చని చెప్పుకొచ్చారు. స్పీకర్ క్వాషీ జ్యూడిషియరీ అధికారాలతో ఒక ట్రిబ్యునల్‌గా స్పీకర్ వ్యవహరించాలన్నారు. స్పీకర్ అధికారాల్లోకి వెళ్లాలని, ఆయన వీధుల్లో జోక్యం చేసుకోవాలని కోరడం లేదని... కానీ, రాజ్యాంగ విధులు నిర్వర్తించాలని మాత్రమే తాము కోరుతున్నామన్న న్యాయవాది సుందరం వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. గతంలో ఇలాంటి వ్యవహారాల్లో ముగ్గురు, ఐదుగురు రాజ్యాంగ ధర్మాసనాలు కూడా స్పీకర్‌ను తగిన సమయం అని స్పష్టంగా చెప్పలేదన్నారు. అలాంటప్పుడు తాము వాటిని కాదని ఎలా ముందుకు వెళ్లగలమని.. ఉన్నత ధర్మాసనాల తీర్పులను తిరిగి రాయలేం కదా అంటూ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం అభిప్రాయపడింది. న్యాయవాది సుందరం మాట్లాడుతూ... తగిన సమయం అనే విషయంలో ఒక్కో కేసులో ఒక్కో విధంగా నిర్ణయాలు జరిగాయన్నారు. కానీ, మూడు నెలల్లో నిర్ణయం తీసుకుని అమలు చేయాలని ఒక తీర్పులో సుప్రీంకోర్టు చెప్పిందని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. గతంలో రాజేంద్ర సింగ్ రాణా కేసులో కోర్టు జోక్యం చేసుకుందని... కేవలం నాలుగు వారాల్లోనే నిర్ణయం కూడా జరిగి పోయిందని తెలిపారు. రాజేంద్ర సింగ్ రాణా కేసులో మూడు నెలలు కాదని.. నాలుగు వారాలే అని స్పష్టం చేయడంతో.. అనర్హత వేటు- పడిందని ఆర్యామ సుందరం వెల్లడించారు. మరో కేసులో... తగిన సమయం అంటే నిర్ణయం స్పీకర్ మాత్రమే తీసుకోవాల్సి ఉంటు-ందనిని చెప్పిందని చెబుతూ.. పాడి కౌశిక్ రెడ్డి తరపున న్యాయవాది అరియామా సుందరం వాదనలను ముగించారు. అనంతరం తదుపరి విచారణను సుప్రీం ధర్మాసనం వాయిదా వేసింది.బీఆర్ఎస్ తరపు న్యాయవాదులు సుమారు రెండు గంటల పాటు- సుదీర్ఘంగా వాదనలు వినిపించారు. సుప్రీంకోర్టులో బీఆర్ఎస్ తరపు వాదనలు ముగియగా.. తదుపరి విచారణను ధర్మాసనం ఏప్రిల్ 2కు వాయిదా వేసింది.

# ఎస్‌ఎల్‌బీసీ ఘటనలో మరో మృతదేహం లభ్యం

(మొదటి పేజి తరువాయి) ఈ క్రమంలోనే మరో కార్మికుడి మృతదేహం ఆచూకీ లభ్యమైనది. టన్నెల్‌లో సహాయక చర్యలు కొనసాగిస్తున్న రెస్క్యూ సిబ్బందికి టిబిఎం మిషన్ కింద కన్వేయర్ బెల్టు డ్రమ్‌కు 40 మీటర్ల దూరంలో మృతదేహం ఆనవాళ్లు కనిపించాయి. టన్నెల్ నందు మినీ జెసిపి ద్వారా శిథిలాలు తొలగించడం, మట్టి బురదను బయటకు పంపడం సహాయక చర్యలు కొనసాగుతుండగా శిథిలాల కింద మృతదేహం ఆనవాళు కనిపించాయి. అట్టి మృతదేహం పూర్తిగా కుళ్ళిపోయి ఉండడం, ఆ ప్రదేశం భరించలేని దుర్వాసన వస్తుండడంతో మిగిలిన ఆరుగురి మృతదేహాలు కూడా అదే ప్రదేశంలో ఉండే అవకాశం ఉంటుందని అనుమానిస్తున్నారు. రెస్క్యూ బృందాలు దుర్వాసన వస్తుండడంతో స్ప్రే బాటిల్స్ తీసుకొని లోపలికి వెళ్లారు. మృతదేహాన్ని బయటకు తీయడానికి టిబిఎం మిషన్ పరికరాలు గ్యాస్ కట్టర్ ద్వారా తొలగించడం, మృతదేహం చుట్టూ భారీగా పేరుకుపోయిన శకలాలు, మట్టి బురద తొలగించడం లాంటి సహాయక చర్యలు వేగవంతం చేసి మృతదేహాన్ని బయటకు తీసుకొచ్చారు. మృతుడిని ఉత్తరప్రదేశ్‌కు చెందిన ప్రాజెక్టు ఇంజినీర్ మనోజ్ కుమార్‌గా గుర్తించారు. అనంతరం డెడ్‌బాడీని పోస్టుమార్టం నిమిత్తం నాగర్‌కర్నూల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. శవపరీక్ష అనంతరం డెడ్‌బాడీని మనోజ్ కుటుంబ సభ్యులకు అప్పగించనున్నారు.

# ఘట్‌కేసర్ రైల్వే బ్రిడ్జికి తొలగిన అడ్డంకులు

### 50లక్షలు మంజూరు చేసిన భట్టి

హైదరాబాద్,మార్చి25(జర్నలిస్ట్ వార్త): : మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి చొరవతో ఘట్‌కేసర్ రైల్వే బ్రిడ్జి పనులకు నిధులు మంజూరయ్యాయి. అర్థాంతరంగా పనులు నిలిచిపోయి పెండింగ్‌లో ఉన్న ఘట్‌కేసర్ రైల్వే బ్రిడ్జి పనుల నిమిత్తం ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రూ.50లక్షలను మంజూరు చేశారు. దీనిపట్ల ఘట్‌కేసర్ జేఏసీ, మున్సిపల్ బీఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న రైల్వే బ్రిడ్జి పనులను పూర్తి చేసేందుకు సహకరించాలని ఘట్‌కేసర్ మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు మాజీ మంత్రి మల్లారెడ్డినికి కలిసి వినతిపత్రం అందజేశారు. దీంతో డిప్యూటీ- సీఎం భట్టివిక్రమార్కను మల్లారెడ్డి కలిసి సమస్యను వివరించారు. దీనికి సానుకూలంగా స్పందించిన భట్టి విక్రమార్క.. రూ.50 లక్షలను మంజూరు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. నిధులు మంజూరు చేయడం పట్ల భట్టి విక్రమార్క, మల్లారెడ్డికి ఘట్‌కేసర్ జేఏసీ చైర్మన్ మారం లక్ష్మారెడ్డి, సభ్యులు, మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు బండారు శ్రీనివాస్ గౌడ్, పలువురు కౌన్సిలర్లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బండారి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. మాజీ మంత్రి మల్లారెడ్డి చొరవతోనే బ్రిడ్జ్ నిర్మాణం 80 శాతం పూర్తయిందని తెలిపారు. తన సొంత నిధులను కూడా బ్రిడ్జ్ నిర్మాణానికి కేటాయించడం ఆయన గొప్పతనానికి నిదర్శనం కొనియాడారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తయ్యేంతవరకు సహకారం అందిస్తారని జేఏసీ, బీఆర్ఎస్ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# అసెంబ్లీలో లిక్కర్ లొల్లి

(మొదటి పేజి తరువాయి)
ప్రభుత్వం కొత్త బ్రాండ్లు.. కొత్త బీర్లు, కొత్త బార్లు, కొత్త పబ్‌లు ఇదేనా ప్రభుత్వ పాలసీ అని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా బెల్టు షాపులు తీసేయాలని డిమాండ్ చేశారు. ఆదాయ మార్గా న్ని పెంచేందుకు బెల్టు షాపులను పెంచే ప్రయ త్నం చేస్తున్నారన్నారు. దీనికి శాసన సభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కౌంటర్ ఇచ్చారు. బీఆర్ఎస్ హయాంలోనే అడ్డగోలుగా.. ఇష్టానుసారంగామద్యం అమ్మకాలు జరిపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చివరికి రేషన్ షాపుల్లో కూడా లిక్కర్ సేల్స్‌కు పర్మిషన్ ఇచ్చిన చరిత్ర బీఆర్ఎస్‌కు ఉందన్నారు. బెల్టుషాపులపై వారి తీరు దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉందన్నారు. ‘బెల్టు షాపులు తామే తెచ్చామని ప్రశాంత్ రెడ్డి ఒప్పుకోవడం సంతోషకరమన్నారు. బెల్టు షాపులు తాము పెంచలేదని, అలాంటి వాటిని తాము ప్రోత్సహించమని స్పష్టం చేశారు. ప్రభుత్వంలో లీకేజెస్ ఉండొద్దు అనే ఆదాయం పెంచుతామన్నామని, బీఆర్ఎస్ హయాంలో అడ్డగోలుగా ఇష్టారాజ్యాంగా చౌక షాపుల్లో మద్యం అమ్మకాలు జరిగాయని ఆరోపించారు. ఎక్సైజ్ శాఖలో లీకేజెస్ లేకుండా సర్కార్ చేపడుతుందని, అడ్మినిస్ట్రేషన్ లో మార్పులు తీసుకువచ్చి రెవెన్యూ పెంచుకుంటామని మంత్రి శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు.
బెల్టు షాపులు పెంచిన ఘనత బిఆర్ఎస్ దేనని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. మంగళంవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్ నాయకులపై మంత్రి జూపల్లి మండిపడ్డారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి అడిగిన మద్యం అమ్మకాలపై ప్రశ్నకు జూపల్లి సమాధానం ఇస్తూ గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం 2014లో రూ. 9,000 కోట్లు ఉన్న మద్యం ఆదాయాన్ని 2023 వరకు రూ. 34,000 కోట్లకు ఎలా పెంచిందో అందరికీ తెలుసన్నారు. చట్టవిరుద్ధంగా బెల్ట్ షాపులను పెంచి వాటి ద్వారా అక్రమంగా మద్యం అమ్మించారని ఆరోపించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మద్యం స్మగ్లింగ్ ఆపడానికి దాడులు చేస్తోందని, ఫామ్ హౌస్‌లలో మద్యం తాగడాన్ని నిషేధించిందని సమాధానమిచ్చారు. ప్రశాంత్ రెడ్డి అడిగిన మరో ప్రశ్నకు రోడ్డు భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమాధానం ఇస్తూ ఆర్ఆర్ఆర్ పనుల కోసం భూసేకరణ పనులకు అనుమతి వచ్చిందని, నిధుల విడుదలకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని త్వరలోనే కలుస్తున్నామని చెప్పారు. విపక్ష నేతల నియోజకవర్గాల్లో రోడ్ల మరమ్మత్తుల కోసం నిధులు మంజూరు చేయడం లేదనేది అబద్దం అని, హరీష్ రావు, కేటీఆర్ నియోజకవర్గాల్లో రోడ్ల మరమ్మత్తుల కోసం, నూతన రోడ్లకు సరిపడా నిధులు కేటాయిస్తున్నామని వెంకటరెడ్డి సమాధానమిచ్చారు.
కెసిఆర్‌ను తాను ఎప్పుడూ కించపరచలేదు, ఇకపైన కూడా కించపరచను అని మంత్రి జూపల్లి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కెసిఆర్ అంటే ఉద్యమం నుంచి గౌరవం ఉందని, ఉద్యమాన్ని ముందుండి నడిపిన నాయకుడు అని అన్నారు. 1969లో 360 మంది చనిపోయినా తెలంగాణ రాలేదన్నారు. బిజెపి పాలనలో 3 రాష్ట్రాలు ఇచ్చారు. కానీ తెలంగాణ ఇవ్వలేదని వెల్లడించారు. సోనియాగాంధీ ఇవ్వడం వల్లే తెలంగాణ వచ్చిందని స్పష్టం చేశారు. రాజకీయంగా దెబ్బతిన్నా సోనియాగాంధీయే తెలంగాణ ఇచ్చారు అని మంత్రి జూపల్లి అన్నారు. మరోవైపు రాష్ట్రంలో బెల్టు షాపులు పెంచిన ఘనత బిఆర్ఎస్‌దేనని విమర్శించారు.

# నెలసరి వేతనాలు తీసుకోగానే సరికాదు!

**- వృత్తి ధర్మాన్ని పాటించడం కనీస బాధ్యత - నాణ్యతలేని ఆహార తయారీ వ్యాపారాలు**

**- విచ్చలవిడిగా వెలువడుతున్న హోటళ్ళు - పట్టింపు లేని విధంగా వ్యవహరిస్తున్న అధికారులు**

**వరంగల్/మార్చి25(జర్నలిస్ట్ వార్త):**
వరంగల్ జిల్లా పరిధిలో నాణ్యతలేని ఆహార పదార్థాల తయారీ వ్యాపారాలు అనేకంగా వెలుపడ్డాయి. ఎక్కడ నాణ్యత ప్రమాణాలు పాటించిన సందర్భాలు కనిపించవు. నిబంధనలు పాటించకుండా వ్యవహరిస్తున్న వ్యాపారస్తులపై ఎలాంటి చర్యలు ఉండవు. సంబంధిత ఫుడ్ సేఫ్టీ అధికారులు ఎవ్వరిపై ఎలాంటి చర్యలు తీసుకునే సాహసం చేసిన సందర్భాలు లేవు. ఎందుకంటే నాణ్యత లేని ఆహారం భుజించేది వారు కాదు, ఆరోగ్యం దెబ్బతిని హాస్పిటల్స్ ఆశ్రయించేది వారు కాదు అందువల్ల ఎవరో అనారోగ్యం పాలైతే మాకేంటి? నెలసరి మామూలు అందుతున్నాయి అంతే చాలు అనుకునే అధికారులపై ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టి బాధ్యతల నుంచి తొలగించాలి. ప్రజలపై వారికి ఎలాంటి కనికరం లేదని అధికారుల పనితీరు పట్ల పలువురు విమర్శలు చేస్తున్నారు. గతంలో నూటికో కోటికో ఎక్కడో ఒక్క హోటల్ ఉండేది. అక్కడకు వెళ్లి ఆహార పదార్థాలు తయారు చేసేంతవరకు ఆలస్యమైనా పర్వాలేదు అక్కడే నిరీక్షించి, భోజనం చేసిన తర్వాతే వెళ్ళిపోయేవారు. ఇప్పుడు అలాంటి కష్టమే లేదు. ఎవరు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు, ఆహార పదార్థాల తయారీ వ్యాపారంలో





అనేక లాభాలు వస్తున్నాయని గ్రహించిన ప్రతి ఒక్కరు హోటల్స్ ఏర్పాటు చేసుకుంటూ సంపాదించు తున్నారు. వారు సంపాదించుకోవడం వల్ల ఎవరికి నష్టం లేదు. కానీ నాణ్యత తెలియని ఆహారం వల్ల అనేక రకాల వ్యాధులు వ్యాపించే పరిస్థితులు చోటు చేసుకుంటున్నాయి. ఎక్కడ చూసినా టిఫిన్ సెంటర్లు, హోటళ్ళు అనేకంగా దర్శనమిస్తున్నాయి. సగటున రోజుకో 80 శాతం మంది హోటల్లో వద్దే తింటున్నారంటే నమ్మక తప్పదు. ఉరుకుల పరుగుల జీవితంలో ఆకలి బాధలు తప్పించుకోవడానికి ఎక్కడైతే ఏంటి? ఆకలి తీర్చుకోవడానికి అన్న ఆలోచనతో ఎక్కడపడితే అక్కడ టిఫిన్లు, భోజనం చేయడం దాదాపుగా అలవాటుగా మారింది. ప్రజల పరిస్థితులను గుర్తించిన వ్యాపారస్తులు అనేక రకాలుగా హోటళ్లను ఏర్పాటు చేసుకుని నాణ్యతలేని పెనుబండారాలను తయారు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇలా సంపాదనే ధ్యేయంగా హోటల్ నిర్వాహకులు ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతుంటే పట్టించుకునే దిక్కు లేకుండా పోయింది. వాస్తవానికి సమాజంలోని హోటల్ పరిస్థితులపై సంబంధిత అధికారులకు పూర్తి సమాచారం తెలుసు. అయినప్పటికీ ఫలితం లేకుండా పోతుంది. నాణ్యతలేని టిఫిన్ సెంటర్లు, భోజన హోటళ్ళు, రెస్టారెంట్లు ఇలా



అనేక వ్యవహారాలు నెలకొల్పి, ప్రజల ప్రాణాలతో ఆటలాడుతున్న వారిపై సంబంధిత అధికారులు తనిఖీలు నిర్వహించి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధిత వర్గాలు కోరుతున్నాయి.



## అధికారులకు నిజాయితీ ఉంటే?

ప్రతిరోజు నాలుగు దిక్కులలో ఎటువైపు ప్రయాణించిన ప్రతి మార్గంలో టిఫిన్ సెంటర్లు, హోటల్ ఖచ్చితంగా కనిపిస్తాయి. ప్రతి చోట కష్టమర్లు ఏదో ఒకటి తింటూనే ఉంటారు. అలా రోడ్లపై తయారు చేయబడిన టిఫిన్స్, నాణ్యత లేకుండా తయారు చేయబడిన హోటళ్లలోని ఆహారం ఏమాత్రం పరిశుభ్రమైనది కాదని సంబంధిత అధికారులతో పాటు ప్రతి ఒక్కరికి తెలిసిన విషయమే. అయినప్పటికీ ఎవ్వరిని ప్రశ్నించిన దాఖలాలు లేకుండాఅధికారులు వ్యవహరిస్తున్నారు. నిజానికి అధికారులు నెలసరి పొందుతున్న వేతనాలకు న్యాయం చేకూరేలా విధులు నిర్వర్తించాలి. సంబంధిత అధికారులకు నిజాయితీ ఉంటే చిత్తశుద్ధితో నాణ్యత ప్రమాణాలు పాటించకుండా ఆహారం తయారు చేస్తున్న వ్యాపారాలపై వారిపై చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

### బిర్యాని సెంటర్లో పరిశుభ్రత ఉందా?

వరంగల్ జిల్లాలో బిర్యాని హోటల్ అనేకంగా వెలువడినాయి. ఆ హోటల్ లో పరిశుభ్రత అనే మాటకు తావే లేకుండా పోయింది. ఎటు చూసిన అపరిశుభ్రతే కనిపిస్తుంది. ఇంకా చెప్పాలంటే బిర్యానిలో ఈగలు, ఇతరత్రా పురుగులు ఏవి కలిసిన ఎవరికి అర్థం కాని పరిస్థితి. అంతలా బిర్యాని కలర్ ఉండడం వల్ల ఏది కరెక్ట్ గా గుర్తించలేని పరిస్థితి ఉంటుంది. అందులో పని చేస్తున్నవారు కనీసం చేతులు శుభ్రం చేసుకోవాలన్న ఆలోచన కూడా లేకుండా వ్యవహరిస్తారు. ఇలాంటి అపరిశుభ్రత వ్యవహారాలపై ఎవరు పట్టించుకోకపోవడంతో ఇష్ట రాజ్యం కొనసాగుతోంది. ఇలాంటి పరిస్థితులను బట్టి ఫుడ్ సేఫ్టీ అధికారులు విధినిర్వహణలో ఉన్నారా? అన్న సందేహాలు వ్యక్తం చేస్తున్నారు.

---

# బానిసత్వం అనుభవిస్తున్న ఆర్టీసీ కార్మికులు





- ఏళ్ల తరబడి భయంతో బ్రతకాల్సిందేనా?
- ప్రతి నష్టాన్ని డ్రైవర్లే భరించాలా?
- వేలాది డ్రైవర్ల సమస్యలు ప్రభుత్వాలు పట్టించుకోవు
- నమ్మి పనిచేస్తున్న యాజమాన్యం స్వీకరించదు
- డ్రైవర్ల పరిస్థితి ఆగమ్య గోచరంగా తయారైంది

**హనుమకొండ/మార్చి25(జర్నలిస్ట్ వార్త):**
హనుమకొండఆర్టీసీలో డ్రైవర్లు బానిసల్ల శ్రమిస్తున్నారు. సమయంతో పని లేకుండా, యాజమాన్యం ఇచ్చిన ఆదేశాలను అతిక్రమించకుండా ప్రాణాన్ని ఫణంగా పెట్టి డ్యూటీలు చేస్తున్నారు. బస్సులు ఫిట్ గా లేకపోయినా నోరు మూసుకుని నడపాల్సిందే. లేదంటే క్రమశిక్షణ లేదని కారణాలను రూపొందించి డ్రైవర్లను శిక్షిస్తున్నారని ఆర్టీసీ ప్రాంగణంలో చర్చ జరుగుతుంది. సంవత్సరాల తరబడి వెట్టి చాకిరీ చేస్తున్నట్లు డ్రైవర్లు యాజమాన్యానికి లోబడి పని చేయవలసిన పరిస్థితి చోటుచేసుకుంది. మాన్ పవర్ తగ్గించేందుకు కుట్రలో భాగమే టిమ్ము డ్రైవర్లు, కండక్టర్ల చేత బస్సులో టికెట్లు కొట్టాల్సిన కొంతమంది కండక్టర్ల చేత ఉన్నతాధికారులు సేవలు చేయించుకుంటున్నారని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. హనుమకొండ డిపో నుంచి ప్రస్తుతం 150 మంది టిమ్ము డ్రైవర్లు పనిచేస్తున్నారని రీజినల్ మేనేజర్ చెప్పారు. 150 మంది టిమ్ము డ్రైవర్లకు సంబంధించిన కండక్టర్లతో ఏం పనులు చేస్తున్నారు. టిమ్ము డ్రైవర్ డిపో నుంచి బస్సును స్టార్ట్ చేశారంటే ఇక మొత్తం బాధ్యత తనపైనే ఉంటుంది. టికెట్లు కొట్టడం తన పనే, ప్యాసింజర్ కి సేవలందించడం ఆయన బాధ్యతే, బస్సులో ప్రయాణం చేస్తున్న ఎవ్వరు ఫిర్యాదు చేసిన డ్రైవరే బాధ్యుడు, ఇంకా చెప్పాలంటే డబుల్ డ్యూటీ మాత్రమే కాదు త్రిబుల్ డ్యూటీ చేయాలి. అది ఆర్టీసీ రూల్ అందుకోసమే వారికి టిమ్ము డ్రైవర్లుగా శిక్షణ ఇచ్చి వారితో అనుకున్న స్థాయిలో చాకిరి చేయిస్తున్నారు. వివిధ రకాల అవతారాలు ఎత్తుతే తప్ప సురక్షితంగా గమ్యాన్ని చేరుకునే ప్రసక్తి లేదు. డ్రైవర్, కండక్టర్, ఇకపోతే మూడవ అవతారం ఏంటంటే ట్రాన్స్పోర్టర్ (కార్గో) అతి విలువైన సామాగ్రిని ఆయనే జాగ్రత్తగా మనుషులతో పాటు వాటిని చేర్చాల్సి ఉంటుంది. ప్యాసింజర్స్ ఫిర్యాదు చేసిన, కార్గో సామాను పోయిన, టిక్కెట్లు కొట్టడంలో పొరపాటు జరిగిన, డ్రైవింగ్ చేసే క్రమంలో ఏదైనా చిన్న చిన్న పొరపాట్లు జరిగిన, ఆయన ప్రాణాలు కోల్పోయిన, ఇతరుల ప్రాణాలు పోయిన, ప్రతి సందర్భంలో డ్రైవర్ బాధ్యతలను గుర్తు చేస్తూ పొరపాట్లు మొత్తం తనపై వేసి, నష్టపరిహారాన్ని చెల్లించే విధంగా డ్రైవర్లను రూల్ చేస్తున్నారని బాధిత వర్గాల ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఈ సంవత్సరాల తరబడి ప్రయాణికులకు ఇప్పటివరకు ఆర్టీసీపై నమ్మకం ఉందంటే అది ఆర్టీసీ యాజమాన్యం పై ఉన్న నమ్మకమా? సురక్షితమైన ప్రయాణం చేపట్టి గమ్యాన్ని చేరుస్తూ క్రమశిక్షణను పాటిస్తున్న డ్రైవర్లపై నమ్మకమా? ఏంటన్న సంగతి? ఆర్టీసీ యాజమాన్యం ఆత్మ పరిశీలన చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఉదయాన్నే లేచి తెల్లవారుజామున ఏ సమయానికి డ్యూటి వేసినా క్రమం తప్పకుండా, సమయాన్ని అతిక్రమించకుండా బాధ్యతలు నిర్వర్తిస్తూ డ్యూటీలు చేస్తున్నారు. ప్రతిరోజు లక్షలాది మంది ప్రయాణికుల ప్రాణాలను పరిరక్షిస్తూ, బాధ్యతగా వ్యవహరిస్తుంటారు. అలాంటి వారి చేతిలో బస్సు ఫిట్టుగా లేకపోయినా, నిద్ర సరిపోకపోయినా, ఇతరుల కారణంగా ఏదైనా ప్రమాదం సంభవించిన డ్రైవర్లను శిక్షించడం అనేది కనికరం లేని నిర్ణయముగా పలువురు భావిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో లక్షలాదిమంది ఆర్టీసీ కార్మికులు (డ్రైవర్లు) ప్రతిరోజు నరకయాతన అనుభవిస్తూ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారంటే ఆ బాధ్యతలను నిరాకరించి ఎందుకు ఇష్టం లేక కాదు, సంవత్సరాల తరబడి నమ్మిన ఇష్టంగా నమ్మి చేస్తున్న పని, తనపై ఆధారపడిన కుటుంబ సభ్యుల జీవితాలను జ్ఞాపకం చేసుకుంటూ ప్రతి వేదనను అనుభవిస్తూ జీవిస్తున్నారంటే ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదు. ఎంతో సామర్థ్యం, క్రమశిక్షణ కలిగిన ఉత్తమ డ్రైవర్లకు అవార్డులు, ప్రశంస పత్రాలను అందించి ప్రోత్సహించాల్సిన యాజమాన్యం వారిని కనీసం మనుషుల్లా నైనా చూడడం లేదు. అటు ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. కళ్ళముందే సమాజమంతా చూస్తుండగా వేలాది మంది జీవితాలు దుర్భరంగా మారుతున్నప్పుడు ప్రశ్నించే ప్రసక్తే లేకుండా వారిని భయభ్రాంతులకు గురిచేస్తూ ఆర్టీసీ యాజమాన్యం వెట్టి చాకిరి చేయిస్తూ, అందులో జరుగుతున్న విపరీతాలను బయటకు రాకుండా బెదిరిస్తున్నారు. అందువల్లే ఏ ఒక్క అంతర్గత సమస్య బయటకు రావడంలేదని అర్థమవుతుంది. ఆర్టీసీ డ్రైవర్ల పరిస్థితి ఇలాచరంగా తయారైంది.

### బస్సు వెనకాల నల్లటి పొగ మరొకరికి దారి కనిపించదు



హైదరాబాద్ వెళ్లే ఏపీ 36 జెడ్ 0004 నంబర్ గల ఆర్టీసీ బస్సు రెడ్డిపాలెం, బండౌతపురం, సాగరం గ్రామాల మీదుగా వెళుతుంది. ఈ క్రమంలో రెడ్డిపాలెం వెళుతున్న క్రమంలో మార్గమంతా పొగ వ్యాపించి ఇతరులకు దారి కనిపించని పరిస్థితి దాపురించింది. బస్సు వెళుతున్న కొద్దీ దారి పొడవునా పొగ వ్యాపించి వెనకాలే ప్రయాణం చేస్తున్న వాహనదారులకు ఆటంకం ఏర్పడింది. కనీసం బస్సు రిపేర్ చేయకుండా కొన్ని వందల మంది ప్రాణాలను ప్రమాదంలో పడవేసిన విధంగా ఆర్టీసీ యాజమాన్యం ప్రవర్తిస్తోంది. ఒకవేళ ఎక్కడైనా మార్గమధ్యలో బస్సు రిపేర్ అయ్యి ఆగిపోతే పర్వాలేదు. మరో బస్సు ఎక్కించి ప్రయాణికులను వారి గమ్యానికి చేర్చవచ్చు. ఒకవేళ ప్రమాదవశాత్తు బస్సు రిపేర్ కారణంగా ఇంకా ఏదైనా ప్రమాదం సంభవించి ప్రమాదంలో చిక్కుకుంటే ఏంటి పరిస్థితి? ఇలాంటి బస్సులు రోడ్డుపైకి తీసుకువచ్చి ఎవరిని ఇబ్బంది పెట్టడానికి అంటూ డ్రైవర్ ని ప్రశ్నిస్తే, మూడు రోజులుగా రిపేర్ చేస్తామని మెకానికులు చెబుతున్నారు. చేయడం లేదు ఏం చేయాలో తెలియని పరిస్థితి అంటూ బదులిచ్చారు. ఇలాంటి పరిస్థితుల్లోనూ డ్రైవర్ల పైనే నిందలు వేస్తారా? ఇలా అయితే ఎలా? ఒక్క హనుమకొండ డిపోలోనే ఇలాంటి పరిస్థితులు దాపురిస్తే, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బస్సుల సంగతి, డ్రైవర్ల పరిస్థితి, యాజమాన్య కనికరం లేని వ్యవహారాలపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# దేశ అభివృద్ధికి ఒకే దేశం-ఒకే ఎన్నిక అవసరం

తల్లాడ/మార్చి25(జర్నలిస్ట్ వార్త):
దేశ అభివృద్ధికి ఒకే దేశం-ఒకే ఎన్నిక అవసరమని ఖమ్మం జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు అన్నారు.'ఒకే దేశం-ఒకే ఎన్నిక' పై తల్లాడ మండల అధ్యక్షుడు చల్లా నాగులు ఆధ్వర్యంలోమంగళవారం వారి ఇంటి వద్ద ఒకే దేశం ఒకే ఎన్నిక అనే కార్యక్రమం నిర్వహించచడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు హాజరై మాట్లాడుతూ దేశంలో ఏటా ఏదో ఒక రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతుండటంతో అభివృద్ధికి ఆటంకం కలుగుతోంది. నిరంతర ఎన్నికల వల్ల దేశంపై ఆర్థికంగా భారం పడుతోంది అని ఒకే దేశం-ఒకే ఎన్నిక' అనేది కేవలం పరిపాలనా సంస్కరణ మాత్రమే కాదు, భారతదేశ ప్రజాస్వామ్య సంప్రదాయాన్ని మరింత ప్రభావవంతంగా, సజావుగా మార్చే దిశగా కీలక ముందడుగు కూడా అని గుర్తు చేశారు.ఒకే దేశం, ఒకే ఎన్నిక అనేది భారత ప్రభుత్వం పరిశీలనలో ఉన్న ఒక ప్రతిపాదన, ఇది దేశంలోని అన్ని ఎన్నికలను ఒకే రోజు లేదా నిర్దిష్ట సమయ వ్యవధిలో నిర్వహించాలని, ఎన్నికల ఖర్చును తగ్గించి ఇది ప్రజా ధన వృధాను తగ్గిస్తుందని మరియు అభివృద్ధి పనులు సజావుగా సాగేలా చూస్తుందని.ఒకే దేశం ఒకే ఎన్నిక" అనే కార్యక్రమం భారతదేశంలో ఒకే సారి ఎన్నికలు నిర్వహించుటకు ప్రజాస్వామ్య పరిరక్షణ కొరకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆధ్వర్యంలో ఒకే దేశం ఒకే ఎన్నిక"అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు ఒకే దేశం ఒకే ఎన్నిక ద్వారా ఒకేసారి ఎన్నికలు జరిగితే దేశం ఆర్థికంగా, అభివృద్ధి పరంగా, ప్రజాధనం దుర్వినియోగం కాకుండా డబ్బు ప్రలోభాలు లేకుండా ఎన్నికలు జరిగితే సమర్థవంతమైన నాయకులు ప్రజల ఓటు ద్వారా సమర్థవంతమైన నాయకులు గా గెలిచి,గెలిచిన తర్వాత 5 సంవత్సరాలు ప్రజాసంక్షేమం, అభివృద్ధి ద్యేయంగా పూర్తి స్థాయిలో ఎలాంటి ఎన్నికల కోడ్ ఆంక్షలు లేకుండా ఇబ్బందులు రాకుండా దేశం మొత్తం అభివృద్ధి పథంలో ముందుకు వెల్లుతుంది,ఆర్థిక,పరిపాలన భారం తగ్గి ప్రభుత్వ అధికారులు సైతం పనుల మీద దృష్టి పెట్టడానికి సమయం ఉంటుందని దీని వలన అనేక ప్రయోజనాలు ఉంటాయి,మనమందరం ఒకే దేశం ఒకే ఎన్నికలను స్వాగతించి మండల స్థాయి గ్రామ స్థాయిలో విస్తృత ప్రచారం పార్టీ లకు అతీతంగా యువకులు,మేధావుల బాగ స్వామ్యం చేసి వారి సహకారంతో ప్రజలను చైతన్యం చేయాలని ఇది ఒక మంచి కార్యక్రమం,ప్రజలందరికి వివరిస్తూ మనమందరం బాధ్యత అని తెలియజేశారు,ల. ఈ కార్యక్రమంలో వన్ నేషన్ వన్ ఎలెక్షన్ మండల కన్వీనర్ సంగీతం సాయి చంద్.రాయల రమేష్, బాలాజీ నాయక్,వేమారెడ్డి,పులి వెంకటేశ్వర్లు,ఉద్దగిరి రామారావు, చౌడా నాగేశ్వరరావు, వేము అశోక్, కటికీ నరసింహారావు,గురునాధం, సామినేని వెంకటేశ్వరావు,పులి వెంకటేశ్వర్లు, ఇద్దనపూడి శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా అభయాంజనేయ స్వామి దేవాలయం వార్షికోత్సవం







**తల్లాడ/మార్చి25(జర్నలిస్ట్ వార్త):** గంగదేవిపాడు గ్రామంలో అభయాంజనేయ స్వామి దేవాలయం వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావుతో పాటు నాయకులను వైద్యులు రవికుమార్. సన్మానించారు. అనంతరం భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లాడ మండలంలోని మల్లవరం పంచాయతీ పరిధిలోని గంగదేవి పాడు గ్రామంలో ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం పదో వార్షికోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ రవికుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తొలుత ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావుతో పాటు నాయకులు దుగ్గిదేవర వెంకట్ లాల్, ఆపతి వెంకట రామారావులను ఆయన శాలువాలతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు రావుల గోపి గౌడ్, స్థానిక నాయకులు రేగళ్ల సత్యం, శ్రీను, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వన్ నేషన్ వన్ ఎలక్షన్ అంశము పై అవగాహన సదస్సు



సత్తుపల్లి/మార్చి25(జర్నలిస్ట్ వార్త): సత్తుపల్లి పట్టణ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణ అధ్యక్షులు బానోతు విజయ్ అధ్యక్షతన వన్ నేషన్ వన్ ఎలక్షన్ అనే అంశంపై పార్టీ శ్రేణులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధికార ప్రతినిధి పడిగల మధుసూదన్ రావు హాజరై మాట్లాడుతూ దేశంలో నిరంతర ఎన్నికల ప్రక్రియ జరగడం వలన అనేక పథకాలు అమలకు ఆటకంగా మారిందని దీనికి ఏకకాలంలో ఎన్నిక జరపడం పరిష్కార మార్గం అని ఆయన అన్నారు. జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆచంట నాగ స్వామి మాట్లాడుతూ నిరంతర ఎన్నికల ప్రక్రియ వల్ల ప్రజాధనం వృధాగా పోతుందని, ఇలా వేల కోట్ల రూపాయల వృధా వ్యయాన్ని తగ్గించి ప్రజలందరికీ తాము కట్ట ప్రతి రూపాయికి అజమాయిషిగా జవాబుదారీగా ఉండాలనే సదుద్దేశంతో ప్రధాని నరేంద్ర మోడీ ఒకే దేశం ఒకే ఎన్నిక అనే అంశాన్ని తీసుకువచ్చారని దీని ద్వారా ప్రజాధనం వృధా కాకుండా కాపాడటమే కాక ఎన్నికల కారణంగా ప్రజలకు చేరాల్సిన అనేక పథకాలను వాయిదా పడకుండా సకాలంలో అందించేందుకు అభివృద్ధి కుంటి పడకుండా చూసేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. అనంతరం సత్తుపల్లి నుండి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా నియమించబడిన జొన్నలగడ్డ నరేష్ ను పార్టీ శ్రేణులు శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు షేక్ రహంతుల్లా, ఆచంట సుబ్రహ్మణ్యం, మంద శివ యాదవ్, కార్తీక్, వంశి, ఉపేందర, కార్తిక్ నాయుడు తదితర పాల్గొన్నారు.

# సెంట్రల్ డ్రగ్ వేర్‌హౌస్ ఆకస్మిక తనిఖీ

## - వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా



**వరంగల్/మార్చి25(జర్నలిస్ట్ వార్త):** వరంగల్ పట్టణ పరిధి రంగశాయిపేట యూపీహెచ్ సి ప్రాంగణంలోని కేంద్ర ఔషధ గిడ్డంగి(సెంట్రల్ డ్రగ్ వేర్ హౌస్) ను మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఔషధాల స్టాక్ రిజిస్టర్లు, సిబ్బంది హాజరు రిజిస్టర్ పరిశీలించారు. అనధికారికంగా విధులకు గైరుహజరైనసూపర్వైజర్ నాగమణి, విధులు సక్రమంగా నిర్వహించని ప్యాకర్ చక్రపాణి లకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు టిజిఎంఐడిసి ను కలెక్టర్ చరవాణి ద్వారా ఆదేశించారు. వారి వెంట వరంగల్ తహశీల్దార్ మహ్మద్ ఇక్బాల్, యూపీహెచ్ సి. మెడికల్ ఆఫీసర్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# బైక్ రేసర్ వీరంగం

## కానిస్టేబుల్‌పై బీర్ సీసాతో దాడి

హైదరాబాద్**మార్చి25(జర్నలిస్ట్ వార్త):**
బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ బైక్ రేసర్ వీరంగం సృష్టించాడు. వేగం దూసుకెళ్లి ఓ కారును ఢీకొట్టడమే కాకుండా.. అడ్డు వచ్చిన పోలీస్ కానిస్టేబుల్‌పై బీర్ సీసాతో దాడి చేశాడు. పోలీసుల వివరాల ప్రకారం.. టోలి చౌకీ నుంచి వేగంగా దూసుకొస్తున్న బైక్ రేసర్ ఖాజా బంజారాహిల్స్‌లోని ఒమేగా హాస్పిటల్ వద్ద కారును ఢీకొట్టాడు. దీంతో కార్ డ్రైవర్, ఖాజా మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఇదే సమయంలో బంజారాహిల్స్ పీఎస్‌లో డ్యూటీ- నిమిత్తం అదే రూట్‌లో వెళ్తోన్న కానిస్టేబుల్ శ్రీకాంత్ ఇద్దరినీ వారించే ప్రయత్నం చేశాడు. ఆగ్రహానికి గురైన బైక్ రైడర్ ఖాజా బీర్ బాటిల్‌తో కానిస్టేబుల్ శ్రీకాంత్‌పై దాడి చేశాడు. ఈ దాడిలో గాయపడ్డ కానిస్టేబుల్ శ్రీకాంత్‌ను పోలీసులు ఆసుప్రతికి తరలించారు. ఖాజాపై బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ శ్రీకాంత్ ఫిర్యాదు చేశాడు. ఆసుపత్రిలో చికిత్స పొందుతోన్న కానిస్టేబుల్ శ్రీకాంత్‌ను వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్ పరామర్శించారు.

# అవినీతి ఆరోపణలు పై మౌనమోలనోయి

## -ఆడిట్... విచారణ ఏమైంది..? -గోల్ 'మాల్ ' గోవిందమేనా..?





కల్లూరు/మార్చి25(జర్నలిస్ట్ వార్త):
రణ ధ్వని శబ్దాల కంటే నిశ్శబ్దం ఎంత భయంకరమో నిజాన్ని మభ్య పెట్టడం అంత ప్రమాదకరం. అది ఏదో ఒక రోజు అబద్ధపు గోడలను బద్దలు కొట్టుకుంటూ బయటకు రావడం ఖాయం.15 సంవత్సరాలుగా సెర్ప్ గోడల మధ్యనే నలిగిన స్త్రీ నిధి రుణాలు గోల్ మాల్ వ్యవహారం ఒక్కసారిగా బయటపడడంతో అవినీతి వెలుగులోకి వచ్చింది. ఈ క్రమంలో స్త్రీనిధి రుణాలు గోల్ మాల్ పై వచ్చిన పత్రిక కథనాలపై జిల్లా ఉన్నతాధికారులు స్పందించి విచారణ చేపట్టారు. మండలంలో ఏడు క్లస్టర్ లు ఉండగా అవినీతి జరిగిందని అనుమానంతో కొత్తగా వచ్చిన ఏపీఎం బీరవల్లి రాంబాబు ఒక క్లస్టర్ ని ఆడిట్ చేయించగా లక్షల రూపాయలు స్వాహా అయినట్లు బయటపడింది. వెలుగులో స్త్రీనిధి రుణాలు లక్షలలో అవినీతి జరిగిందన్న విషయం మండలంలో చర్చగా మారడమే కాకుండా మిగతా 6 క్లస్టర్ లో ఆడిట్ జరిగితే ఎన్ని కోట్ల రూపాయల అవినీతి వెలుగు చూసే అవకాశాలున్నాయనేది హాట్ టాపిక్ గా మారింది. కానీ రోజులు గడుస్తున్న జరిగిన ఆడిట్ పై చర్యలు కానీ, మిగతా క్లస్టర్ లో ఆడిట్ చేయించాలనే ఆలోచన గాని ఎందుకు చేయడం లేదనేది ప్రశ్నార్థకంగా మారింది.అవినీతికి ఎవరైన కొమ్ముకాస్తున్నారా..?. లేక నిజాన్ని నిశ్శబ్దంగా ఉంచుదామనుకుంటున్నారా..?.అనేది పలు అనుమానాలు రేకెత్తిస్తుంది.అవినీతి ఆరోపణలపై జిల్లా అధికారి అసిస్టెంట్ డి ఆర్ డి ఏ నూరుద్దీన్, స్త్రీనిధి రీజినల్ మేనేజర్ రవీంద్రనాయక్ విచారణ చేసిన సంగతి అందరికీ తెలిసిందే కానీ వాటికి సంబంధించిన నివేదికలు గాని, విచారణలో ఏం తేలిందోననేది ఇప్పటివరకు స్పష్టత లేదు. అవినీతి రుజువైందా..? లేదా..? అనేది తెలియదు.ఒకవేళ అవినీతి జరిగి ఉంటే ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు. దీనిపై అధికారులు మౌనము వీడాల్సిన అవసరం ఉందని మండల ప్రజలు అంటున్నారు. డ్వాక్రా గ్రూప్ మహిళలు కష్టపడి తమ కష్టార్జితంతో స్త్రీనిధి రుణాలు చెల్లిస్తే గ్రామదీపికలు అధికారుల అండదండలతో వాటిని కాజేశారనేది ప్రధాన అంశం.ఆడిట్ నిర్వహణతో ఒక్కసారిగా అవినీతి జరిగినట్లు తేటతెల్లమైంది. కొంతమంది గ్రామదీపికలు చేసిన తప్పుకి స్త్రీనిధి రుణాలు పొందే అవకాశం లేకుండా పోయింది.

### అవినీతిపై చర్యలేవి..?

తప్పించుకోవడానికి గాని, తప్పుకోవడానికి గాని వీలులేని రికార్డు పరమైన ఆధారాలు,తాము తప్పుచేశామని ఒప్పుకొని రాయించి ఇచ్చిన పత్రాలు ఉన్నప్పటికీ అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదనేది స్థానికుల ప్రశ్న.ప్రభుత్వ సొమ్ము ఒక రూపాయి అవినీతికి పాల్పడిన ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకుంటుంది. కానీ నిరుపేద మహిళల కష్టార్జితం కాజేసిన వారిపై చర్యలుండవని ప్రశ్నిస్తున్నారు.స్త్రీనిధి రుణాలు విషయంలో అవకతవకలకు పాల్పడి ఒక క్లస్టర్ లో 54 లక్షల రూపాయలు అవినీతి బహిర్గతమైన వాటి మీద విచారణ జరిపిన అధికారులు చర్యలు చేపట్టకపోవడంతో అధికారులు నిజాయితీని శంకిస్తున్న పరిస్థితి నెలకొంది.కావున స్త్రీనిధి రుణాలపై జరిగిన అవినీతిపై పటిష్టమైన చర్యలు చేపట్టి వారిపై చర్యలు తీసుకొని డబ్బులు రికవరీ చేయాలని,మిగతా 6 క్లస్టర్ లో వెంటనే ఆడిట్ జరిపించాలని మండల ప్రజలు జిల్లా అధికారులను కోరుతున్నారు.

# తల్లాడ మండల కేంద్రంలో ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించాలి





**తల్లాడ/మార్చి25(జర్నలిస్ట్ వార్త):**
తల్లాడ మండల కేంద్రంలో ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించాలని సామాజిక కార్యకర్త ఎస్వీ రాఘవులు తల్లాడ పోలీస్ అధికారులకు విజ్ఞాపన చేశారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ మండల కేంద్రమైన తల్లాడమండల కేంద్రానికి ప్రజలు వివిధ పనుల నిమిత్తం ప్రభుత్వ ప్రభుత్వవేతర కార్యాలయాలకు వస్తుంటారు తల్లాడ నుండి వైరా రోడ్ లో సిపిఎం కార్యాలయము అమ్మ హెూటల్ మంగాపురం పోవు రోడ్డు, వే బ్రిడ్జి దగ్గర విపరీతమైన ట్రాఫిక్కు ఉంటున్నదన్నారు.ఇటీవల అమ్మ హెూటల్ దగ్గర ఆర్ఎంపి వైద్యుడు ప్రమాదానికి గురై మరణించిన సంఘటన ఉందని గుర్తు చేశారు.సిపిఎం కార్యాలయం దగ్గర సిమెంటు రోడ్డును వేయాడంతో, రోడ్డు వెడల్పుగా ఉనందున తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు.
కొత్తగూడెం రోడ్డులో ప్రతి మార్కెట్ మిర్చి మార్కెట్ కొనుగోలు జరుగుతున్నాయి, వాణిజ్య సంస్థలు అనగా మిల్లులు వెంచర్లు ఉన్నాయన్నారు. వాహనాలు టూ వీలర్స్ ప్రయాణికులు ట్రాఫిక్ వల్ల ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తల్లాడ రింగురోడ్డు నుండి ఖమ్మం రోడ్డు కొత్తగూడెం రోడ్డు సత్తుపల్లి రోడ్డు మూడు వైపులా సుమారుగా రెండు కిలోమీటర్ల దూరం వరకు ట్రాఫిక్కును నియంత్రించి ప్రయాణికులకు ప్రజానీకానికి ఇబ్బందులు కలగకుండా పోలీసు ఎస్సై ట్రైనీ ఎస్ఐ,పోలీసు సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఆర్ అండ్ బి అధికారులు వెంటనే కలగజేసుకొని ప్రమాద హెచ్చరిక బోర్డులు, ప్రమాదం జరుగు స్థలం అని బోర్డులు ఉంచాలన్నారు. స్పీడు లిమిట్ బోర్డులు స్పీడ్ బ్రేకర్లు తెల్ల లైన్లు వేయాలి రేడియం స్టిక్కరింగ్ ఏర్పాట్లు చేయవలసిన అవసరం ఉన్నది పోలీసు డిపార్ట్మెంట్ వారు సిపిఎం ఆఫీసు అమ్మ హెూటల్ మంగాపురం రోడ్డుకు పోయే దారిలో పోలీసు అవుట్ పోస్టును ఏర్పాటు చెయ్యాలన్నారు. అవసరం ఉన్నది బస్టాండ్ ప్రాంతంలో ఒక పోలీసు సిబ్బందిని నియమించి రోజు మొత్తంలో ఏదో ఒకసారి పోలీసు వాహనంతో పెట్రోలింగ్ నిర్వహిస్తే ఉపయోగకరంగా ఉంటుందన్నారు. మండల కేంద్రంలో ట్రాఫిక్కును క్రమబద్ధీకరించి ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. చట్టపరంగా ప్రజలకు సహకరించాల్సిందిగా పోలీసు అధికారులను సిబ్బందిని కోరారు.

RNI NO: TELTEL/2023/87607

# త్వరలోనే పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి శంకుస్థాపన

## -పామాయిల్ ఫ్యాక్టరీ దారికి భూములు అందించిన రైతు సోదరులకు కృతజ్ఞతలు





వేంసూరు/మార్చి25(జర్నలిస్ట్ వార్త):
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మరియు సత్తుపల్లి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కృషి తో నూతన పామాయిల్ ఫ్యాక్టరీ మన సత్తుపల్లి నియోజకవర్గానికి తీసుకురావడం జరిగింది రైతులు సన్నాహక సభ లో కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ మట్టా దయానంద్ మాట్లాడుతూ నూతన పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణం వలన వేంసూరు మండలం ఎంతో అభివృద్ధి జరుగుతుందని, ముఖ్యంగా రైతు సోదరులకు ఈ పామాయిల్ ఫ్యాక్టరీ ఓ గొప్ప వరం లాంటిదని తెలిపారు.ఈ పామాయిల్ ఫ్యాక్టరీని ఇక్కడ నిర్మించడం మండలంలో, చుట్టుపక్కల పామాయిల్ రైతులకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు.ఈ పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి అన్ని విధాల సహకరిస్తున్న రాష్ట్ర మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు కి డాక్టర్ మట్టా దయానంద్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.గ్రామ ప్రజలు ఎటువంటి అపోహాలు పెట్టుకోవద్దని ఈ పామాయిల్ ఫ్యాక్టరీ నూతన టెక్నాలజీ తో నిర్మించడం జరుగుతుందని ఎటువంటి కాలుష్యం వాటిల్లదని తెలిపారు.

కల్లూరు గూడెం లో పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మించడం వలన స్థానిక నిరుద్యోగులకు నాన్ టెక్నికల్ ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మట్టా రాగమయిదయానంద్ గెలిచిన తర్వాత నూతన ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం మరియు నూతన పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణం చేపట్టడం మా అదృష్టం అని దయానంద్ అన్నారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ మార్కెట్ చైర్మన్ ఆనంద్ బాబు,కల్లూరు మార్కెట్ చైర్మన్ బాగం నీరజ దేవి, వేంసూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ అధికారులు, కల్లూరు గూడెం గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వేంసూరు మండలంఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు కాసార చంద్రశేఖర్ రెడ్డి, తుమ్మూరు రామిరెడ్డి,వెల్ది జగన్మోహన్ రావు పుచ్చకాయల సోమిరెడ్డి,రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సబ్ కి యోజన - సబ్ కి వికాస్" కింద జిల్లా, మండల ప్రణాళికలు రూపొందించాలి

## - జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





**భూపాలపల్లి/మార్చి25(జర్నలిస్ట్ వార్త):**
సబ్ కి యోజన - సబ్ కి వికాస్" కింద జిల్లా, మండల ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో సబ్ కి యోజన - సబ్ కి వికాస్" కింద జిల్లా, మండల ప్రణాళికలు రూపకల్పనపై జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులకు ప్రణాళికలు రూపకల్పనపై పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా మరియు మండల స్థాయిలో ప్రణాళికా రూపకల్పన ఎంతో కీలకమైనదని, ఇందులో ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సమర్థవంతమైన అభివృద్ధి చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామ, మండల స్థాయిలో ప్రజా భాగస్వామ్యాన్ని పెంచి ప్రణాళికలను రూపొందించాల్సిన అవసరాన్ని ఆయన పేర్కొన్నారు.అంతేకాక, అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనలో ఆయా ప్రణాళికలు సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా ఉంచుకుని రూపొందించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ తెలిపారు. ప్రతి మండలానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించి, స్థానిక వనరులను సమర్థవంతంగా ఉపయోగించుకోవడం ద్వారా అభివృద్ధిని వేగవంతం చేయడానికి అవకాశం కలుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి , సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డిపిఓ నారాయణరావు, డిఆర్డీఓ నరేష్, ఇతర శాఖల జిల్లా అధికారులు, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపిడిఓలు , ఎంపీవోలు తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో త్రాగు, సాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలి

## - జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





**భూపాలపల్లి/మార్చి25(జర్నలిస్ట్ వార్త):**
వేసవిలో త్రాగు, సాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులకు ఆదేశాలు జరిచేశారు.మంగళవారం ఐడిఓసి కార్యాలయంలోని సమావేశ మందిరంలో త్రాగునీరు,సాగు నీరు, ఉపాధి హామీ పథకం అమలు,ఎల్ ఆర్ ఎస్,ఇంటి పన్నులు వసూలు ,ఇందిరమ్మ ఇళ్లు,రేషన్ కార్డుల మంజూరు తదితర అంశాలపై మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎం.పీ.డి.ఓ లు, ఎంపీఓ లు, ఏ పీఓ లు,మిషన్ భగీరథ ఏ.ఈ లు,డి.ఈ లతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు.

గ్రామాల లో అధికారులు క్షేత్ర స్థాయిలో పంచాయితీ సెక్రటరీల ద్వారా పరిశీలించి నివేదికలు తయారు చేసి అందించాలి, మండల స్థాయిలో అధికారులు అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి త్రాగు నీటి సమస్య లాపి నివేదికలు అందించాలని తెలిపారు.

గ్రామాల్లో మిషన్ భగీరథ నీటి సరఫరాను అందించాలని ఎక్కడైనా త్రాగు నీటి సమస్య తలెత్తితే అధికారులు ముందుగానే ప్రజలకు తెలియజేయాలి అని గ్రామాలలో బోర్లు,చేతి పంపులు పని తీరును పరిశీలించాలని సమస్యలు ఉన్న చోట మరమ్మత్తులు చెయ్యినచాలను పేర్కొన్నారు.సాగు నీరు సమస్య తలెత్తకుండా చూడాలని క్షేత్ర స్థాయిలో పరిశీలించి కలువలు ,చెరువులు నుండి సాగవుతున్న పంటలకు నీరు అందించేందుకు చర్యలు చేపట్టాలని ఎలాంటి సమస్య ఉన్నా పై అధికారులకు సమాచారం అందించాలని కోరారు.ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు సరైన పనిదినాలు కల్పించాలని కూలీలకు 5రోజులలో డబ్బు చెల్లించాలని ఉదయం సాయంత్రం పని దినాలు కల్పించాలని నిర్దేశిత టార్గెట్ ను సాధించాలని తెలిపారు.

31 మార్చి కల్ల అన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. కూలీలకు అవగాహన కల్పించి ఎక్కువ మందికి పని కల్పించాలని తెలిపారు. ఎంపీడీవో లు పంచాయితీ సెక్రటరీ ల తో సమన్వయ పరుచుకుంటూ టార్గెట్ పూర్తి చేయాలని ఆదేశించారు. సగ్రిగేశన్ షెడ్ లను ఉపయోగంలోకి తీసుకురావాలని సూచించారు.

ఎల్.ఆర్.ఎస్ గురించి ప్రభుత్వం కొత్త జి ఓ ఇవ్వడం జరిగింది మార్చి 31 వరకు ఎల్.ఆర్.ఎస్ డబ్బు చెల్లించిన వారికి 25 శాతం మాఫీ ఉంటుందని ఎల్.ఆర్.ఎస్ చెల్లించిన వెంటనే అధికారులు వెరిఫికేషన్ కు వెళ్లాలని తెలిపారు. కాటారం మండలంలో అత్యధిక దరఖాస్తులు ఉన్నాయని వెంటనే వాటిని పరిశీలించాలని తెలిపారు.గ్రామ స్థాయిలో ఇంటి పన్నులు వసూలు హేపట్టలని ఇప్పటి వరకు జిల్లాలో 91 శాతం ఇంటిపనులు వసూలు చేశారని మిగిలిన అన్ని ఈనెల 31 వటేది వరకు పూర్తి చేయాలనీ తెలిపారు.ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం ను త్వరిత గతిన చేపట్టాలని మంజూరైన ఇల్ల నిర్మాణం పనులు మొదలు పెట్టాలని పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకున్న గ్రామాలలో లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని మంజూరైన ప్రతి ఇంటికి మార్కింగ్ చేయించాలని ఇంటి నిర్మాణం చేపట్టి పునాది నిర్మించగానే లక్ష రూపాయలు అకౌంట్ లో పడతాయని తర్వాత మిగిలిన పనులు చేపట్టాలని తెలిపారు. మిగిలిన దరఖాస్తులను వెరిఫికేషన్ చేయాలని సాంకేతిక సమస్యలు పరిష్కలరినాచాల్ని ఆదేశించారు.ఏప్రిల్ 1వ తేది నుండి ప్రభుత్వం సన్న బియ్యం అందించబోతుందని నూతన రేషన్ కార్డుల కోసం చేసుకున్న దరఖాస్తులును క్షేత్ర స్థాయిలో పరిశీలించాలని ప్రత్యేక టీమ్ లను ఏర్పాటు చేసి క్షేత్ర స్థాయిలో పర్యటించి వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. పంచాయితీ కార్యదర్శులకు రేషన్ కార్డుల వెరిఫికేషన్ కోసం తయారు చేసిన ప్రత్యేక మొబైల్ యాప్ గురించి శిక్షణా ఇచ్చి యాప్ ద్వారా చేయాలని తెలుసుకున్నారు.

గ్రామ సభ ప్రజా పాలన సభలలో వచ్చిన దరఖాస్తులను వెరిఫికేషన్ చేయాలని అర్హులైన ప్రతి కుటుంబానికి నూతన రేషన్ కార్డు అందించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డిపిఓ నారాయణ రావు, ఆర్ డబ్ల్యూ ఎస్ ఈ ఈ నిర్మల, మిషన్ భగీరథ ఈ ఈ మణిక్యాల రావు, డిఆర్డిఓ నరేష్, ఇరిగేషన్ ఈఈలు, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, ఎంపిఓలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణ కోసం ఇసుక లారీ డ్రైవర్లు పక్కాగా సమయపాలన పాటించాలి

## -భూపాలపల్లి జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే



**భూపాలపల్లి/మార్చి25(జర్నలిస్ట్ వార్త):**
రోడ్డు ప్రమాదాల నివారణ కోసం మరియు ట్రాఫిక్ జామ్ సమస్య ఉత్పన్నం కాకుండా ఇసుక లారీ డ్రైవర్లు పక్కాగా సమయపాలన పాటించాలని నిర్దేశిత సమయంలోనే ఇసుక లారీలు రోడెక్కాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే ఐపీఎస్ అన్నారు.మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 7 గంటల నుంచి 9 గంటల వరకు, మరియు సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు ఇసుక లారీలకు జాతీయ రహదారిపై అనుమతి లేదని, హోల్డింగ్ పాయింట్స్ లో చెక్పోస్టుల్లో ఇసుక లారీలు నిలిపిఉంచి, సమయపాలన ప్రకారం నడుచుకోవాలని పేర్కొన్నారు. ఇసుక లారీల ట్రాఫిక్ నియంత్రణకు రేగొండ కాటారంలో రెండు చెక్పోస్ట్, హోల్డింగ్ పాయింట్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రేగొండలో ఎంటి (ఖాళీ) లారీలు, కాటారంలో ఇసుక లోడ్ లారీలు, పోలీసుల నిర్దేశిత సమయపాలన ప్రకారం నడుచుకోవాలని, ఉదయం, సాయంత్రం సమయపాలన పాటించాలని అన్నారు. రోడ్డుపై వాహనాలు ఆపి ఉండడం మూలంగా ప్రమాదాలు జరుగుతుండడంతో పాటు, ట్రాఫిక్ జామ్ అవుతుందని, రోడ్డుపై ఇసుక లారీలు పార్కింగ్ చేయకుండా 24 గంటలు పెట్రోలింగ్ వ్యవస్థను పటిష్టం చేశామని ఎస్పీ పేర్కొన్నారు. అలాగే లారీ డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలతో పాటు, డ్రంక్ అండ్ డ్రైవ్, రోడ్డు ప్రమాదాల నివారణ, ఓవర్ స్పీడ్, పార్కింగ్ విధానం తదితర అంశాల అంశాలపై కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు, ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టేందుకు జిల్లాలో కట్టుదిట్టంగా ట్రాఫిక్ నిబంధనలను అమలు చేస్తున్నామని, ఇసుక లారీ డ్రైవర్లు సైతం పోలీసులకు సహకరించాలని ఎస్పీ కోరారు.



## కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్‌కి

# జక్కంపూడి విగ్ర ఆవిష్కరణకు రావాలని బిల్లుపాడు గ్రామస్తుల ఆహ్వానం.



తల్లాడ/మార్చి25(జర్నలిస్ట్ వార్త):
తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామంలో జక్కంపూడి విగ్రహావిష్కరణకు రావాలని, కాంగ్రెస్ పార్టీ నాయకులు,డాక్టర్ మట్ట దయానంద్ రాగమయి తల్లాడ మండలం బిల్లుపాడు నాయకులు మంగళవారం కలిసి 29 వ తేదీన సాయంత్రం 5 గంటలకు జరగబోయే జక్కంపూడి కృష్ణమూర్తి విగ్రహ మహోత్సవాలకు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాప సుధాకర్ , జక్కంపూడి కిషోర్ ,సామినేని రామప్పారావు , జక్కంపూడి రమేష్ , జక్కంపూడి రాము అందరూ కలిసి ఆహ్వానించారు.

## గ్రామ పంచాయతీ కార్యాలయంలో చలివేంద్రం ప్రారంభం




పర్వతగిరి/మార్చి25(జర్నలిస్ట్ వార్త):
మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మంగళవారం ఎంపీడీఓ మాలోత్ శంకర్, ఎంపీఓ శ్రీనివాస్. కార్యాలయానికి వచ్చే ప్రజలకు చల్లని తాగునీరు అందుబాటులో ఉండాలని చలివేంద్రం ప్రారంభించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి రఘు, సిబ్బంది కరుణకర్, దిలీప్, రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగి ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తించాలి

## - ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

### - ముఖ్యంగా సమయపాలన పాటించడం అత్యవసరం - వరంగల్ డిఎంహెచ్ఓ డాక్టర్ బి. సాంబశివరావు



**వరంగల్/మార్చి25(జర్నలిస్ట్ వార్త):**
వరంగల్ జిల్లా వైద్య శాఖలోని ప్రతి ఉద్యోగి ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తించాలని ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు అన్నారు. మంగళవారం జిల్లా పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఖానాపూర్, పిసిపిఎన్డిటి స్కానింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ తనిఖీల్లో భాగంగా ఖానాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రికార్డులను పరిశీలించారు. సిబ్బంది సమయపాలన, హాజరు పట్టికను పరిశీలించి, తగు సూచనలు చేశారు. అనంతరం సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి, ఆరోగ్య మహిళా క్లినిక్ ద్వారా అందించే సేవల పట్ల సలహాలు, సూచనలు చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలాన్నారు. ప్రభుత్వ ఆదేశానుసారం ప్రజలకు మేలైన వైద్య సేవలు అందించేందుకే ఆసుపత్రులను నిర్వహించడం జరిగిందన్నారు. వైద్య వృత్తిలో ఉద్యోగం సంపాదించి, వృత్తి ధర్మాన్ని పాటిస్తూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే డాక్టర్ ప్రథమ కర్తవ్యం అన్నారు. వైద్యులు, వైద్య సిబ్బంది అన్నింటికంటే ముందు సమయపాలన పాటించడం అత్యవసరం అన్నారు. సమయానికి ఆసుపత్రులలో వైద్యులు, వైద్య సిబ్బంది కనిపించకపోతే, అనారోగ్య సమస్యలతో ఆసుపత్రిని ఆశ్రయించిన వారు తప్పనిసరి పరిస్థితుల్లో ప్రైవేట్ హాస్పిటల్స్ ఆశ్రయించి ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు. అందువల్ల ఎంచుకున్న వృత్తిని గౌరవిస్తూ, ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ ప్రజలకు సరైన సమయానికి నాణ్యమైన వైద్యాన్ని అందించి, ప్రజల్ని రక్షించాలని సూచించారు. ఎవరైనా విధుల పట్ల అలసత్వం, నిర్లక్ష్యం వహిస్తే వారిపైన కఠిన చర్యలు ఉంటాయని చెప్పారు.

అనంతరం నర్సంపేట మమత నర్సింగ్ హోమ్, మల్లికా నర్సింగ్ హోమ్, కరుణ శ్రీ హాస్పిటల్లో ఉన్నటువంటి గర్భస్థ పిండ లింగ నిర్ధారణ కేంద్రాలలో పర్యటించారు. ఎవరైనా గర్భస్త లింగ నిర్ధారణ చేసినట్లయితే వారి పైన చట్ట ప్రకారము చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ప్రైవేటు క్లినికులు, ఆసుపత్రులు తప్పనిసరిగా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ ప్రకారం రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని అన్నారు. అందులో నిర్వహించవలసిన రికార్డ్స్ లను సక్రమంగా పాటించాలని సూచించారు. ప్రజలు లింగ నిర్ధారణ పరీక్షలకు ముందుకు రాకుండా, ఆడ శిశువులను రక్షించాలని కోరారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ కేంద్రాలలో పరీక్షలు చేయు గైనకాలజిస్టులు, రేడియాలజిస్టులు వారికి, వారి కుటుంబ సభ్యులు లింగ నిర్ధారణకు దూరంగా ఉండేలా అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులలో అవసరమైతే తప్ప, అనవసరమైన శస్త్ర చికిత్సలు చేయకుండా సాధారణ ప్రసవములు చేయాలని తెలిపారు. అనవసరంగా శస్త్ర చికిత్సలు చేసినట్లయితే వారి పైన కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రజలు ఏమైనా ఆరోగ్య సమస్యలు వచ్చినట్లయితే ప్రభుత్వము నెలకొల్పిన ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యం చేయించుకుని, ఆర్థికంగా నిలదుక్కుకోవాలని సూచించారు. ఎండాకాలంలో నీళ్ల విరోచనాలు, బంక విరోచనాలు, చర్మవ్యాధులు వడదెబ్బ వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. అందువల్ల వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ద్వారా తగిన చికిత్సలు చేయించుకొని ఆరోగ్యవంతంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ తనిఖీల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర అధికారి డాక్టర్ అరుణ్, మాత శిశు సంరక్షణ అధికారిని డాక్టర్ అర్చన, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, నాగరాజు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ వార్త
బుధవారం 26 మార్చి 2025

# రైతులు అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## - మూడు రోజుల పాటు కొనసాగనున్న మేళా - మేళాలో 50 వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్స్ ఏర్పాటు

వరంగల్/మార్చి25(జర్నలిస్ట్ వార్త):
రైతులు ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలని శాసన మండలి సభ్యులు బసవరాజు సారయ్య అన్నారు. మంగళవారం వరంగల్ జిల్లా నగర 43వ, డివిజన్ రంగశాయిపేటలో 3 రోజుల పాటు నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి రైతు ఉత్పత్తిదారుల సంఘాల మేళాను ఎమ్మెల్సీ, రాష్ట్ర ఆయిల్ ఫెడ్ ఛైర్మెన్ జంగా రాఘవరెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, కుడా ఛైర్మెన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డిలతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రైతు పక్షపాతి అన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత సిఎంకు దక్కుతుందని కొనియాడారు. ఇందిరమ్మ రాజ్యంలో రైతులు, మహిళలు, కార్మికులకు సంక్షేమ ఫలాలు దక్కుతున్నవని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి వివిధ పథకాల ద్వారా ఆర్థికంగా బ్యాంకు లింకేజీలు, రైతులు తక్కువ పెట్టుబడితో వినూత్నమైన సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి, అధిక రాబడి పొందే విధంగా నిష్ణాతులైన శాస్త్రవేత్తలు సాంకేతిక పరిజ్ఞానం ఈ మేళాలో అందిస్తారని చెప్పారు. దేశంలోని చిన్న, సన్నకారు రైతుల భేరసారాల శక్తిని మార్కెట్ లింకేజీని పెంచి, వారిలో సాధికారత కల్పించడమే లక్ష్యంగా రైతు ఉత్పత్తిదారుల సంస్థలు ఏర్పాటు చేసి ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. నూతన సాంకేతిక పరిజ్ఞానం అందించి వివిధ వినూత్న వ్యవసాయ పద్ధతులను ప్రదర్శించడం ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని ఎఫ్ పి ఓల వృద్ధి, అభివృద్ధిని ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. నిష్ణాతులైన శాస్త్రవేత్తలు సాంకేతిక పరిజ్ఞానం వ్యవసాయ పద్ధతులపై వివరిస్తారని పేర్కొన్నారు.









### రాష్ట్రస్థాయి మేళాను ఏర్పాటు చేయడం అభినందనీయం

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి జిల్లా కలెక్టర్ల సహకారంతో రాష్ట్ర స్థాయి మేళాను ఏర్పాటు చేయడం అభినందనీయమని రాష్ట్ర ఆయిల్ ఫెడ్ ఛైర్మెన్ జంగా రాఘవరెడ్డి అన్నారు. పండించిన పంటకు గిట్టుబాటు అందించే విధంగా, వివిధ వ్యవసాయ సంఘాలను ఏర్పాటు చేసి, రైతులకు న్యాయం చేసే విధంగా రైతును బలోపేతం చేయడానికి, గిట్టుబాటు ధర లభించక నష్టపోతున్నారని అన్నారు. నకిలీ విత్తనాల వల్ల మోసపోతున్నారని, ఇలా జరగకుండా రైతులను చైతన్యం చేయడానికి మేళాను ఏర్పాటు చేయడం గర్వించదగ్గ విషయం అన్నారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో 10 మందితో సుమారు రాష్ట్ర వ్యాప్తంగా 10 వేల గ్రూపులను ఏర్పాటు చేసి, రైతులకు లాభం చేకూరే విధంగా కార్యక్రమాలు రూపొందించడం జరుగుతుందని అన్నారు. రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించి, ఆర్థిక పురోభివృద్ధి సాధించాలని అన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు వివిధ పంటలకు సంబంధించిన పరిజ్ఞానాన్ని రైతులకు అందించాలని, రాష్ట్రం, దేశంలో ఆయిల్ పామ్ పంట సాగు తక్కువ విస్తీర్ణంలో సాగు అవుతుందని తెలిపారు. ఆయిల్ సాగును ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.375 కోట్లను కేటాయించిందని, ఈ పంట సాగు చేయడానికి నీటి వినియోగం ఎక్కువ అనే అపోహను రైతులు వీడనాడాలని అన్నారు. వరి పంటకు వాడే నీటిలో 3వ వంతు నీటి ద్వారా ఆయిల్ ఫామ్ పంటను సాగు చేయవచ్చునని తెలిపారు.



### రైతు ఉత్పత్తిదారుల సంఘాల మేళను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

రైతులకు లాభసాటిగా మారడంలో ఎఫ్పీఓల పాత్ర కీలకమని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటి సారిగా వరంగల్ జిల్లాలో 3 రోజులపాటు నిర్వహిస్తున్న రైతు ఉత్పత్తిదారుల సంఘాల మేళను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ మేళలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి సుమారు 40 ఉత్పత్తిదారుల సంఘాల యొక్క ఉత్పత్తులకు సంబంధించిన స్టాల్స్, అమ్మకం నిర్వహించడం జరుగుతున్నదని అన్నారు. చిన్న, సన్నకారు రైతులు వనరులను సమష్టిగా యాక్సెస్ చేసి వారి ఉత్పత్తులను, మార్కెట్ సంబంధాలను మెరుగుపరిచి ఆదాయం పెంచడమే ఈ పథకం యొక్క ప్రధాన లక్ష్యమని అన్నారు. జిల్లా యంత్రాంగం రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు అవసరమైన అనుమతులు, సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ద్వారా కలిగే ప్రయోజనాలను రైతులకు తెలియజేసి, జిల్లాలో పెద్దఎత్తున రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఏర్పాటయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఆర్థికాభివృద్ధికి చిన్న తరహా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటును ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు.
ఫార్మర్ ప్రొడ్యుసర్ ఆర్గనైజేషన్లను బలోపేతం చేయడానికి తోడ్పడుతుందని, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు అధిక లాభాలు వచ్చే విధంగా రైతు ఉత్పత్తిదారుల సంఘాలు కృషి చేయాలన్నారు. దళారీ వ్యవస్థ ద్వారా రైతులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎఫ్పిఓ వల్ల రైతులు సమష్టి బలం ఇన్పుట్స్ ఉత్పాదకములు పొందవచ్చని అన్నారు. సాంకేతిక శిక్షణ, మరియు రైతుల ఉత్పత్తులను సమష్టిగా మార్కెటింగ్, ప్రాసెసింగ్ ప్యాకేజింగ్ చేయడానికి సహాయపడుతుందని తెలిపారు. రైతులు (ఎఫ్ పి ఓ) రైతు ఉత్పత్తిదారుల సంస్థలపై పూర్తి అవగాహన కలిగి ఉండి వాటి ప్రయోజనాలు పొందాలని అన్నారు. మన రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి సుమారు 40 ఎఫ్పిఓలు పాల్గొని తమ ఉత్పత్తులను విక్రయిస్తున్నారని. దాదాపుగా 1000 మంది రైతులు ఈ మేళాను సందర్శించే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు.

మూడు రోజులపాటు జిల్లాలో నిర్వహిస్తున్న మేళాను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి అన్నారు. జిల్లాలోని రైతులు ఉత్పత్తి చేసిన గృహ, వంటగది అవసరాలు, ఆరోగ్యకర అల్పాహారాలు, అందం, ఆరోగ్య సంరక్షణ తదితర సహజ సిద్ధమైన మేలైన ఉత్పత్తులను ఆసక్తి వున్న ప్రజలు కొనుగోలు చేయుటకు, రైతు యొక్క ఉత్పాదకతను పెంచటానికి, ఉత్పత్తులకు మార్కెట్ అనుసంధానాల ద్వారా అధిక రాబడి, ఆదాయమును పెంపొందించుటకు కొత్త ఎఫ్.పి.ఓ లు ఏర్పడిన సంవత్సరం నుండి ఐదు సంవత్సరాల వరకు ఎఫ్.పి.ఓల నిర్వహణ, ఉత్పత్తి ప్రాసెసింగ్, విలువ, మార్కెట్ లింకేజీలు సాంకేతిక పరిజ్ఞానం, వినియోగం మొదలైన అంశాలలో మద్దతు అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన 50 వ్యవసాయ సంబంధిత పనిముట్లు, యంత్రాలు, ఉత్పత్తుల స్టాళ్ల అతిథులు సందర్శించి యంత్రాల పనితీరు, ఉపయోగాలపై నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఏ సి డిప్యూటీ ప్రాజెక్టు మేనేజర్ రామన్ సింగ్, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, పి జె టి ఏ యు డైరెక్టర్ జగన్మోహన్ రెడ్డి, అగ్రికల్చర్ జాయింట్ డైరెక్టర్ సుజాత, వ్యవసాయ అధికారి అనురాధ, డిఆర్డిఓ కౌసల్యాదేవి, జడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, జిల్లా ఉద్యానవనాల అధికారి సంగీతలక్ష్మి, మార్కెటింగ్ అధికారి సురేఖ, స్థానిక కార్పొరేటర్ ఎదూరి అరుణ విక్టర్, 33 జిల్లాల రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.





# సమీకృత కలెక్టరేట్ నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి

**- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**
**- అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని పరిశీలించిన కలెక్టర్**





**వరంగల్/మార్చి25(జర్నలిస్ట్ వార్త):**
సమీకృత కలెక్టరేట్ నిర్మాణ పనుల్లో వేగం పెంచి నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులను ఆదేశించారు. మంగళవారం వరంగల్ నగరంలోని పాత ఆజంజాహి మిల్స్ గ్రౌండ్స్ లో16.7 ఎకరాల విస్తీర్ణంలో 80 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న జిప్లస్ టు కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి పనుల పురోగతి, బ్లూ ప్రింట్ మ్యాపు ప్రకారం పరిశీలించారు. సంబంధిత కాంట్రాక్టర్, ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకోగా, భవన స్ట్రక్చర్, బ్రిక్స్ వర్క్, సివిల్ వర్క్స్ ఫ్లోరింగ్ దాదాపు 60 శాతం పనులు పూర్తయ్యాయని, ఫినిషింగ్ పనులు పూర్తి చేయాల్సి ఉందని అధికారులు కలెక్టర్ కు వివరించారు. పురోగతిని రోజువారీగా అందించాలని సూచించారు. పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగవంతంగా చేపట్టి 2025 సెప్టెంబర్ చివరి నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, జిల్లా రోడ్ల భవనాల అధికారి రమేష్, డిఈ శ్రీధర్, కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ విశ్వ ప్రసాద్, ఏఈ శ్రీకాంత్, తహశీల్దార్ ఇక్బాల్, ఏజెన్సీ ప్రతినిధి తదితరులు పాల్గొన్నారు.

# పగటిపూట మాదిరిగా రాత్రివేళలో మట్టిని తరలించాలి

**- నిర్వాహకులను ఆదేశించిన రెండు జిల్లాల కలెక్టర్లు**



వరంగల్/మార్చి25(జర్నలిస్ట్ వార్త): భద్రకాళి చెరువు పూడికతీత మట్టి తరలింపు పగటిపూట మాదిరిగానే రాత్రి వేళలోనూ తరలించే విధంగా చర్యలు చేపట్టాలని నిర్వాహకులను వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారదా, పి. ప్రావీణ్య ఆదేశించారు. మంగళవారం రాత్రి గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, హనుమకొండ, వరంగల్ జిల్లాల అదనపు కలెక్టర్లు వెంకట్ రెడ్డి, సంధ్యారాణి, ఇతర శాఖల అధికారులతో కలిసి వారు భద్రకాళి చెరువు మట్టి తరలింపు ప్రక్రియను పరిశీలించారు. రాత్రి వేళలో చెరువు పూడిక మట్టిని తరలింపునకు సంబంధించిన ఏర్పాట్లను సాగునీటి పారుదల శాఖ ఎస్ఈ వెంకటేశ్వర్లు, ఈఈ శంకర్ చౌహాన్ లను కలెక్టర్లు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్లు మాట్లాడుతూ చెరువు మట్టి తరలింపులో రాత్రివేళ కూడా ఎక్కువ ట్రిప్పులు వెళ్లే విధంగా చూడాలన్నారు. పూడిక మట్టిని తరలించేందుకు చెరువులో మరిన్ని అంతర్గత రహదారులు ఏర్పాటు చేయాలన్నారు. మట్టి తరలింపు సంబంధించి అధికారులకు కలెక్టర్లు పలు సలహాలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కుడా పిఓ అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, ఏసీపీలు దేవేందర్ రెడ్డి, సత్యనారాయణ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గ్రీన్ ఫీల్డ్ ఇన్నర్ రింగ్ రోడ్డు పనుల పురోగతిపై సమీక్ష

**- సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్**



వరంగల్/మార్చి25(జర్నలిస్ట్ వార్త): మామునూరు ఎయిర్ పోర్టు, కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కు, గ్రీన్ ఫీల్డ్ ఇన్నర్ రింగ్ రోడ్డు పనులపై సంబంధిత అధికారులతో మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్యాచరణ ప్రణాళిక పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. వరంగల్ ఏనుమాముల, గీసుకొండ, ఖిలావరంగల్ ఇన్నర్ రింగ్ 2 పనులలో భూమి కోల్పోయిన రైతుల భూములను అవార్డింగ్ పాస్ అయ్యి వారికి డబ్బులు చెల్లించుటకు సిద్ధంగా ఉన్నామని ఆ పనులు పూర్తి చేసే ప్రక్రియలో వరంగల్ ఆర్డీఓను ఆదేశించారు. ఎయిర్పోర్ట్ నిర్మాణం పనులలో ఖిల వరంగల్ సమీపంలోని నక్కలపల్లి, గాడిపల్లి గ్రామాల్లో సర్వే పూర్తి అయిందని, పనుల పురోగతి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కాకతీయ మేఘా టెక్స్ టైల్ పార్కులో గ్రీన్ కవరేజీ ఏర్పాటు చేయాలని కోరారు. వారంలోగా 15000 మొక్కలు నాటి వాటికి జియో ట్యాగింగ్ ఏర్పాటు చేయాలని జిఎం, ఫారెస్ట్ అధికారులను ఆదేశించారు. ఎంప్లాయిమెంట్ జెనరేట్ చేయుటకు జాబ్ మేళా నిర్వహించి, గీసుకొండ సంగెం, వరంగల్లులో 18 నుండి 39 సంవత్సరాల నిరుద్యోగులను గుర్తించి, వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలని ఎంప్లాయిమెంట్ అధికారిణి ఆదేశించారు. కుటు శిక్షణ కేంద్రాలలో శిక్షణ ఇప్పించి నాణ్యత ప్రావీణ్యత కలిగిన వారిని ఎంపిక చేయాలని డిఆర్డిఓ పిడీని చెప్పారు. నేషనల్ హైవే పనులలో నర్సంపేట, గీసుకొండ, సంగెం, చింత నెక్కొండలో ల్యాండ్ ఎక్విజేషన్ పనులకు అవార్డు పాస్ చేసేందుకు పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు వరంగల్ సత్యపల్ రెడ్డి, నర్సంపేట ఉమారాణి,
సంబంధిత తహశీల్దార్లు, నాగేశ్వరరావు, ఇక్బాల్, రాజ్ కుమార్, రియజుద్దీన్, వెంకట్ స్వామి, ఆర్ అండ్ బి ఈఈ జితేందర్ రెడ్డి, ఇరిగేషన్ ఈఈ రామకృష్ణ, నేషనల్ హైవే అధికారి, ఇండస్ట్రీ అధికారి రమేష్ తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పట్టుదలతో కృషి చేస్తేనే లక్ష్యాన్ని చేరుకుంటారు

**- హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**



హనుమకొండ/మార్చి25(జర్నలిస్ట్ వార్త):
లక్ష్య సాధనకు ఏకాగ్రత, పట్టుదలతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య బాలసముద్రం లోని ట్రైబల్ వెల్ఫేర్ స్టడీ సర్కిల్ సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో సంబంధిత శాఖ అధికారులతో కలెక్టర్ సమావేశమై స్టడీ సర్కిల్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్టడీ సర్కిల్ లోని విద్యార్థుల డార్మెట్రీ, ల్కైబరీ, డ్కైనింగ్ హాల్, వంట గది కలెక్టర్ పరిశీలించారు. స్టడీ సర్కిల్ ఉద్యోగార్థులకు 75 రోజుల పాటు చేపట్టిన ఉచిత శిక్షణా తరగతులకు కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మొదటి సారి పోటీ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు అనుసరించాల్సిన వ్యూహాన్ని గురించి కలెక్టర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎప్పుడు శ్రమపై దృష్టి పెట్టాలని, ఖచ్చితంగా ఫలితం వస్తుందని తెలిపారు. సిలబస్ను అనుసరించాలని కలెక్టర్ అన్నారు. ఒకరినొకరు సహకరించుకోవాలని, తమకు తెలిసిన విషయాలు ఒకరికొకరు పంచుకోవాలని ఆమె అన్నారు. ఇంటిని, చదువును బ్యాలన్స్ చేసుకోవాలన్నారు. నిరాశ, నిస్పృహలకు లోనుకావద్దని సూచించారు. ఆశావాహ దృక్పథంతో ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ ఉద్యోగాల సాధిన 3, 6 నెలలలో పూర్తయ్యేవి కావని, నిరంతర ప్రక్రియ అన్నారు. ఆసక్తి కలవారు సిద్ధంగా ఉండాలి పేర్కొన్నారు. మొదటి సారి సాధించలేకపోయిన పర్వాలేదన్నారు. 2 లేదా 3వ సారి ప్రయత్నం చేస్తూనే ఉండాలని చెప్పారు. 75 రోజుల పాటు శిక్షణ పూర్తయినప్పటికి స్టడీ సర్కిల్ శిక్షణ సిబ్బందితో ఎల్లప్పుడు తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని, నోటిఫికేషన్లపై ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. శిక్షణ కేంద్రం నుండి తమ తమ ఇండ్లకు వెల్లినప్పటికి బ్యాచ్లో ఉన్న విద్యార్థులతో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి, ఆప్డేట్ సమాచారం అందించడం జరుగుతుందన్నారు. పరిస్థితులు లక్ష్య సాధనకు అడ్డంకులు కావని, అవకాశాలను విజయాలుగా మలచుకోవాలని అన్నారు. మానసికంగా దృడంగా ఉండాలని, సమస్యలకు ఆందోళన చెందకుండా, పరిష్కారానికి యోచన చేయాలన్నారు. లక్ష్య సాధనకు వనరులు ఎప్పుడు అడ్డంకి కాదని ఆమె తెలిపారు. శిక్షణా కేంద్రంలో ఇంకా కావలసిన వసతులును సమకూర్చడం జరుగుతుందని, వనరులు సృష్టించుకోవాలని, అవకాశాలు విజయానికి మెట్టుగా మలచుకోవాలని కలెక్టర్ అన్నారు. ఉద్యోగార్థుల సందేహాలు, అనుసరించాల్సిన విధి విధానలపై విద్యార్థులకు కలెక్టర్ నివృత్తి చేశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ అక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

# రాజీవ్ యువ వికాసంతో భవిష్యత్తు



**పర్వతగిరి/మార్చి25(జర్నలిస్ట్ వార్త):** రాజీవ్ యువ వికాసం పథకంతో యువతకు భవిష్యత్తు ఉంటుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుందని, రాజీవ్ యువ వికాసం ద్వారా చదువుకున్న యువతీ, యువకులకు మంచి భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు. ఆరు గ్యారెంటీలు కచ్చితంగా అమలు చేస్తామని, ఇచ్చిన మాట నిలబెట్టుకుంటామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అనేక సంక్షేమ పథకాలు పేద వర్గాలకు అందే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఎంతో కృషి చేస్తున్నారని శ్రీనివాస్ తెలిపారు. రైతులకు, రైతు కూలీలకు, మహిళలకు, ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చి దేశంలోనే తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్ గా ఉండే విధంగా ప్రభుత్వం పనిచేస్తుందని ప్రతి అర్హునికి సంక్షేమ పథకాలు అందే విధంగా కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పనిచేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి టౌన్ అధ్యక్షులు కుసం రామచందర్, యూత్ నాయకులు కొమ్ము రమేష్, సంతోష్ కుమార్, ఎస్టీ సెల్ నాయకులు లచ్చు నాయక్, కిషన్ నాయక్, సాయి కృష్ణ, మంద రవి, బోట్ల కనకరాజు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నైతిక విలువలతో కూడిన విద్య
# నారాయణ లోనే సాధ్యం







**సత్తుపల్లి/మార్చి25(జర్నలిస్ట్ వార్త):** ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణంలోని నారాయణ పాఠశాలలో తల్లికి వందనం అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. విద్యార్థులు విద్యాభివృద్ధిలోనే కాకుండా తల్లిదండ్రుల పట్ల గౌరవ మర్యాదలు పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి జోనల్ ఏజీఎం యోగా రాంకీ జ్యోతి ప్రజ్వలన చేసే ప్రారంభించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులను సత్కరించి పాద పూజ చేసి వారి నుంచి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులలో నైతిక విలువలు పెంచడానికి దోహదపడతాయని తల్లిదండ్రులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ క్రాంతి కుమార్, జోనల్ కోఆర్డినేటర్స్ ప్రవీణ్, వినోద లక్ష్మి, నీలిమ, డీన్ రవీంద్ర, ఏవో జగదీష్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి మున్సిపాలిటీ లో ఎంఎల్ఏ ఆదేశానుసారం పలు చలి వేంద్రాలు ఏర్పాటు







సత్తుపల్లి/మార్చి25(జర్నలిస్ట్ వార్త): సత్తుపల్లి మున్సిపాలిటీ లో ఎంఎల్ఏ ఆదేశానుసారం మంగళవారం చలి వేంద్రాలు ఏర్పాటు చేశారు. సత్తుపల్లి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో సత్తుపల్లి పాత సెంటర్ ఎస్బిఐ ఏ డీ బి బ్యాంక్, సత్తుపల్లి బస్టాండ్ రింగ్ సెంటర్ లో ఎర్పాటు చేసిన చలివేంద్రాలను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్ట దయానంద్,మున్సిపల్ కమిషనర్ నరసింహారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్ మాట్లాడుతూ ఈ వేసవి కాలం లో పాదచారులు,వాహనదారులు, బ్యాంక్ కు వచ్చే ఖాతాదారులు మంచి నీటి కోసం ఎటువంటి ఇబ్బందీ పడకూడదని ఈ నూతన చలివేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తోట సుజాలారాణి, సీనియర్ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు, ఇమ్మనేని ప్రసాద్, కమల్ పాషా, దొడ్డా శ్రీనివాసరావు, పింగళి సామేలు,సత్తుపల్లి పట్టణ మాజీ కౌన్సిలర్స్, మరియు పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యావనరుల కేంద్రం కార్యాలయానికి బీరువా బహుకరణ



పర్వతగిరి/మార్చి25(జర్నలిస్ట్ వార్త): పర్వతగిరి మండలం భూర్గుమల్ల ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మడత శ్రీనివాస్ మండల విద్యావనరుల కేంద్రం(ఎం.ఆర్.సి) కార్యాలయానికి మంగళవారం బీరువా బహుకరించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి గాయపు లింగారెడ్డి మాట్లాడుతూ మడత శ్రీనివాస్ మంచి అంకిత భావం గల ఉపాధ్యాయుడు, సామాజిక స్పృహ, సేవ దృక్పథం ఉన్న వ్యక్తి అన్నారు. తాను పనిచేసిన ప్రతి పాఠశాలలో విద్యార్థుల శ్రేయస్సు కోసం నిరంతరం పరితపించే వ్యక్తిత్వం గల ఉపాధ్యాయుడని కొనియాడారు. బీరువాను బహుకరించినందుకు ప్రధానోపాధ్యాయులు మడత శ్రీనివాస్ కి మండల విద్యాశాఖ అధికారి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్సీ సిబ్బంది ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ పాక రమేష్, జెడ్ పి హెచ్ ఎస్ చౌటపల్లి ప్రధానోపాధ్యాయులు ఆచార్య ప్రద్యుమ్న, ఎమ్మార్సి సిబ్బంది ఎంఐఎస్ శిల్ప, సీసీఓ జయరాజ్, సీఆర్పిలు ప్రవీణ్, శ్రీనివాస్, భూర్గుమల్ల పాఠశాల ఉపాధ్యాయులు సంతోష్ పాల్గొన్నారు.

# దైవ సన్నిధానంలోనే మానసిక ప్రశాంతత



**రాయపర్తి/మార్చి25(జర్నలిస్ట్ వార్త):** దైవ సన్నిధానంలోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి అన్నారు.మంగళవారం మండలంలోని తేట్టకుంట తండాలో దుర్గమ్మ ఉత్సవాలలో పాల్గొని దుర్గమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవ సన్నిధానంలోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని,ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని కలిగి ఉండాలని అన్నారు.గ్రామస్తులతో కలిసి అమ్మవారికి మొక్కులు చెల్లించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.తండాలో ఏ సమస్యలు ఉన్న నేరుగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని అన్నారు.ఆలయ అభివృద్ధికి, గ్రామంలోని సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హామ్యా నాయక్,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్,మండల బీసీ సెల్ అధ్యక్షులు మచ్చ కుమారస్వామి,గ్రామ పార్టీ అధ్యక్షులు బానోత్ నవీన్,బాలాజీ నరసింహ రాజా తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ వెల్ ప్రారభించిన వైరా కానిస్టేబుల్ ఎస్ కె. పాషా



**వైరా/మార్చి25(జర్నలిస్ట్ వార్త):** వైరా మండలం గన్నవరం గ్రామం కొత్త కాలనీలో గ్రేస్ సర్వీస్ సొసైటీ ద్వారా వేయించిన వాటర్ వెల్ ను కానిస్టేబుల్ ఎస్ కె పాషా, హెూంగార్డ్ జె. కృష్ణమూర్తి లు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రేస్ సర్వీస్ సొసైటీ వ్యవస్థాపకులు బిషప్ యం. జాకబ్ చేస్తున్న సామాజిక కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమాలలో భాగంగా గన్నవరం ఎస్ సి కాలనీలో దాదాపు 60 వేల రూపాయలతో బోర్ వెల్ ను ఏర్పాటు చేసి కాలనీలోవాసులకు నీటి సదుపాయాన్ని కల్పించారు. ఈ అవకాశాన్ని కాలనీ వాసులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రేస్ సొసైటీ సభ్యులు యన్. జాన్, స్థానిక పాస్టర్ ఆదూరి ఆనందం, మణి, కారుమంచి జయరావు,కారుమంచి దావీదు, కారుమంచి జోజి కారుమంచి జయరావు తదితరులు పాల్గొన్నారు.

# బైక్ స్కిడ్ వ్యక్తి మృతి



సత్తుపల్లి/మార్చి25(జర్నలిస్ట్ వార్త): అత్తగారింటికి వెళ్తూ వ్యక్తి మృతి చెందిన ఘటన మంగళవారం సత్తుపల్లి మండలం కిష్టారం చెరుకుపల్లి మధ్యలో చోటు చేసుకొంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కిష్టారం గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ ప్రత్తిపాటి వినోద్ కొత్తగూడెం వెళ్తుండగా గిన్నెల తోగు సమీపంలో బైక్ స్కిడ్ అయింది, దీంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఆస్పత్రికి తరలించారు.

# ఘనంగా యువనేత దొంతి అవియుక్త్ రెడ్డి జన్మదిన వేడుకలు



**నర్సంపేట/మార్చి25(జర్నలిస్ట్ వార్త):** నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తనయుడు దొంతి అవియుక్త్ రెడ్డి జన్మదిన సందర్భంగా మంగళవారం నర్సంపేట స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో బాణాసంచా పేల్చి కేక్ కటింగ్ చేసినస్వీట్ మిఠాయి పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్ , నల్లబెల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పురుషోత్తం సురేష్రా, రాష్ట్ర యువజన కాంగ్రెస్ జాయింట్ సెక్రెటరీ మోడెం ఎల్లాగౌడ్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పంబీ వంశీకృష్ణ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి చిప్ప నాగ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి జన్ను మురళీ, నర్సంపేట పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్కె షఫీక్, నర్సంపేట మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బొంత రంజిత్, జిల్లా ఎన్ ఎస్ యు ఐ కోఆర్డినేటర్ అల్లి అనిల్, నర్సంపేట పట్టణ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మేడబోయిన కుమార్, నర్సంపేట పట్టణ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఎండీ సలీం, నర్సంపేట పట్టణ యువజన కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి గద్ద అఖిల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపు మహేందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు మాదారపు చరణ్, చిట్టీ ప్రశాంత్, మచ్చకంటి మనోజ్ కుమార్, దేవా, సురేందర్, తదితరులు పాల్గొన్నారు

# పర్వతగిరి అంగడి వేలం ఖరారు



పర్వతగిరి/మార్చి25(జర్నలిస్ట్ వార్త): పర్వతగిరి అంగడి వేలం పాట మంగళవారం ఖరారైంది. తైబజార్ వేలంపాట 2025-2026 సంవత్సరానికి గాను 10 లక్షల 1 వెయ్యి 2 వందల రూపాయలు సీల్ టెండర్ వేసి, సింకేసి మహేందర్ అనే వ్యక్తి తై బజార్ వేలం దక్కించుకున్నారు. దీంతో పాటు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్మించిన 20 షాపులకు సైతం వేలం పాట నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీఓ మాలోతు శంకర్ నాయక్, ఎంపీఓ పాక శ్రీనివాసులు, సెక్రటరీ రఘు వేలం పాట దారులు పాల్గొన్నారు.

# వివోఏ లను ముందస్తుగా అరెస్టు చేసిన పోలీసులు




రాయపర్తి/మార్చి25(జర్నలిస్ట్ వార్త): వివోఏ ల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చలో అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్నారనే సమాచారంతో పై అధికారుల ఆదేశానుసారం మంగళవారం మండల వివో ఏ ల సంఘం సభ్యులను ముందస్తు అరెస్టు చేసినట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు.అరెస్ట్ అయిన వారిలో మండల వివోఏ ల సంఘం అధ్యక్షుడు పెదగొని వెంకన్న, ఉపాధ్యక్షురాలు బొమ్మల రమాదేవి, కరుణశ్రీ, స్వప్న, నవల, పుష్ప, బమ్మెర మంగమ్మ,హసీనా, యాకయ్య తదితరులు ఉన్నారు.

# గ్రామ పంచాయతీ కార్యాలయంలో చలివేంద్రం ప్రారంభం




పర్వతగిరి/మార్చి25(జర్నలిస్ట్ వార్త): మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎంపీడీఓ మాలోత్ శంకర్, ఎంపీఓ శ్రీనివాస్. కార్యాలయానికి వచ్చే ప్రజలకు చల్లని తాగునీరు అందుబాటులో ఉండాలని చలివేంద్రం ప్రారంభించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి రఘు, సిబ్బంది కరుణకర్, దిలీప్, రవి తదితరులు పాల్గొన్నారు.

# యన్ జీ ఓ శ్రీనివాస్ నీ వరించిన డాక్టరేట్ మెమోంటోస్ జ్ఞాపికలు




**తల్లాడ/మార్చి25(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండలం,,అన్నానుగూడెం,, గ్రామ నివాసి సామాజిక కార్యకర్త మా రత్నమ్మ స్వచ్ఛంద సేవా సొసైటి నిర్వాహకులు ఇస్నపల్లి శ్రీనివాస్ సేవలు గుర్తించి,కేంద్రా పాలిత ప్రాంతం తమిళనాడు పాండిచ్చేరి యునైటెడ్ నేషన్ ఇంటర్ నేషనల్ ఫెస్ కౌన్సిల్ వారి ఆధ్వర్య%శీ%లో సంస్థ ఛైర్మెన్ శ్రీనివాస్ నీ తమిళనాడు ముఖ్య మంత్రీ స్టాలిన్ తమ్ముడు దేవేందర్ చేతుల మీదుగా డాక్టరేట్ ప్రదానం చేసినారు.యునైటెడ్ నేషన్ సంస్థ యాజమాన్యం కరస్పాండెంట్ గోబి,ఘన స్వాగతం సన్మాన సత్కారం చేసి సామాజిక కార్యకర్తల సేవలు కొనియాడారు ఇటువంటి సామాజిక కార్యకర్తలకూ మా చేయూత ఎల్లవేళలా ఉంటుంది అంటూ కితాబిచ్చారు.ఈ కార్యక్రమంలో గోపి కన్నన్, డా,,జేయ ప్రభు రాజేంద్రన్, డా,జీ,గణేషన్,డా,,బీ, అంబికా నజారేత్, డా,,ప్రో, చల్లందు రాయ్,డా,డీ, లక్ష్మి కాంతన్,డా,యమ్,కథిరి వేర్,ఉన్నం జ్ఞాన సుందరీ




దేవి,ఆంధ్రా సీతక్క,యు వీ రత్నం,కే,రాధ కృష్ణ మూర్తి, వకల దేవీ,ఆంజనేయులు, మురళీ మోహన్,రామాదేవీ, మౌనిక, జ్యోతి,విజయ్ కుమార్,బాల కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# వార్నర్‌పై అనుచిత వ్యాఖ్యలు...
# క్షమాపణలు చెప్పిన రాజేంద్ర ప్రసాద్



నితిన్ హీరోగా వెంకీ కుడుముల దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం రాబిన్‌హుడ్. ఈ నెల 28న సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. దీంతో మేకర్స్ ముమ్మరంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం నాడు హైదరాబాద్‌లో ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆసీస్ మాజీ క్రికెటర్ డేవిడ్ వార్నర్ ప్రత్యేక అతిథిగా విచ్చేశాడు.
అయితే, రాబిన్‌హుడ్ ఈవెంట్‌లో వార్నర్‌పై సీనియర్ నటుడు రాజేంద్ర ప్రసాద్ అనుచిత వ్యాఖ్యలు చేశారు. మాజీ క్రికెటర్‌ను ఉద్దేశించి నటకిరీటి చేసిన కామెంట్స్ వైరల్ అయ్యాయి. దీంతో నెటిజన్లు ఆయనపై దుమ్మెత్తిపోశారు. ఈ నేపథ్యంలో తాను వార్నర్‌ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలపై తాజాగా రాజేంద్ర ప్రసాద్ స్పందించారు. తాను ఆ వ్యాఖ్యలు ఉద్దేశపూర్వకంగా చేసినవి కావని, తన మాటలు ఎవరినైనా నొప్పిస్తే సారీ అని అన్నారు.
"నా ప్రాణానికి ప్రాణమైన తెలుగు ప్రేక్షక దేవుళ్లు అందరికీ నమస్కారం. మొన్న రాబిన్‌హుడ్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో డేవిడ్ వార్నర్ మీద నా నోటి నుంచి అనుకోకుండా ఓ మాట దొర్లింది. అది నేను ఉద్దేశపూర్వకంగా చేసింది మాత్రం కాదు. నా గురించి మీకు తెలియనిది కాదు. ఆ ఫంక్షన్‌కి వచ్చే ముందు మేమంతా కలిసున్నాం. ఎంత అల్లరి చేశామంటే... నితిన్‌ని, అతడ్ని (వార్నర్ ని) మీరంతా నా పిల్లల్లాంటోళ్లు అన్నా.
అనేసి ఊరుకోకుండా నేను వార్నర్‌ని గట్టిగా వాటేసుకొని నువ్వు యాక్టింగ్‌లోకి వస్తున్నావ్‌గా రా నీ సంగతి చెప్తా అన్నా. దానికి మీరు క్రికెట్‌లోకి రండి మీ సంగతి చెప్తా అని



వార్నర్ అన్నాడు. ఇలా చాలా అల్లరి చేసి ఆ ఫంక్షన్‌కి వచ్చాం. ఏది ఏమైనా ఐ లవ్ వార్నర్. ఐ లవ్ హిజ్ క్రికెట్. అలానే వార్నర్ మన సినిమాల్ని.. మన యాక్టింగ్‌ని చాలా ఇష్టపడతాడు. నాకు తెలిసి మేము ఒకరికి ఒకరం బాగా క్లోజ్ అయిపోయాం. ఏది ఏమైనా జరిగిన సంఘటన మీ మనసుల్ని బాధ పెట్టి ఉంటే నన్ను క్షమించండి. నేను ఉద్దేశపూర్వకంగా అన్నది కాదు. అయినా కూడా నేను సారీ చెబుతున్నా. అలాంటిది ఇంకెప్పుడూ జరగదు. జరగకుండా చూసుకుందాం" అని రాజేంద్ర ప్రసాద్ అన్నారు.



# జాట్ సర్ ప్రైజ్ కోసం ఇస్మార్ట్ పాప

బాలీవుడ్‌లో ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారిన యాక్షన్ మూవీ 'జాట్' లో ఒక్కొక్కటిగా ఇంట్రెస్టింగ్ అప్డేట్స్ బైటకు వస్తున్నాయి. సన్నీ డియోల్ హీరోగా గోపీచంద్ మలినేని డైరెక్షన్‌లో తెరకెక్కుతున్న ఈ మూవీకి ఇప్పటికే భారీ క్రేజ్ ఏర్పడింది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌కు థమన్ సంగీతం అందిస్తున్నారు. తాజాగా ఈ చిత్రానికి
ఈ చిత్రంలో క్రేజీ విలన్‌గా రణ్‌దీప్ హుడా లుక్‌కి మంచి రెస్పాన్స్ రావడంతో పాటు, ఇటీవల విడుదలైన ట్రైలర్ కూడా ట్రేండింగ్ లో నిలిచింది. సయామీ ఖేర్, రెజీనా కసాండ్రా, వినీత్ కుమార్ వంటి నటులు కీలక పాత్రలు పోషిస్తుండగా.. బాక్సాఫీస్ వద్ద సన్నీ డియోల్ కి ఇది ఓ మాస్ రీ ఎంట్రీ అవుతుందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. ఇక తాజా అప్‌డేట్ ప్రకారం టాలీవుడ్ ఇస్మార్ట్ బ్యూటీ నభా నటేష్ ఈ సినిమాలో ఓ స్పెషల్ ఐటెమ్ సాంగ్‌లో నటించబోతున్నట్లు సమాచారం. ఈ మేరకు చిత్ర బృందం ఒక స్పెషల్ మాస్ నెంబర్ రూపొందించిందట. బాలీవుడ్ స్టార్ హీరో మూవీగా పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో నభా కనిపించడం ఆమె కెరీర్‌కి కొత్త దిశగా మారవచ్చునన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇస్మార్ట్ శంకర్ అనంతరం ఆమెకు సరైన సక్సెస్ రాలేదు. దీంతో ఈ స్పెషల్ సాంగ్ ద్వారా అటు బాలీవుడ్‌లో, ఇటు సౌత్‌లో తిరిగి ఫోకస్ లోకి వచ్చేందుకు ఇది బెస్ట్ ఛాన్స్ కావొచ్చని సినీ విశ్లేషకులు చెబుతున్నారు. కరోనా తర్వాత ఒకసారి రోడ్డు ప్రమాదానికి గురై సినిమాల నుంచి బ్రేక్ తీసుకున్న నభా, ఇటీవలే 'డార్లింగ్' సినిమాతో రీ ఎంట్రీ ఇచ్చింది. అయితే ఆ సినిమా పెద్దగా ఆకట్టుకోలేకపోయింది. దీంతో మరోసారి గ్లామర్‌కు ప్రాధాన్యత ఇచ్చే పాత్రలవైపు ఆమె ఫోకస్ పెంచింది. ఇప్పుడు జాట్ మూవీ ఐటెమ్ సాంగ్‌తో వచ్చిన ఈ అవకాశాన్ని నభా ఎంతవరకు వినియోగించుకుంటుందనేదే ఆసక్తికరంగా మారింది. ఈ సినిమాను ఏప్రిల్ 10న భారీ స్థాయిలో రిలీజ్ చేయనున్నారు. మాస్ యాక్షన్, హారర్ థ్రిల్ మిక్స్‌తో వస్తున్న ఈ సినిమాలో అన్ని కమర్షియల్ అంశాలూ బలంగా ఉన్నట్లు ఇప్పటికే విడుదలైన కంటెంట్ ఆధారంగా తెలుస్తోంది. నభా నటేష్ స్పెషల్ సాంగ్ కూడా సినిమాకి హైలైట్ అవుతుందన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. మరి ఈ పాటతో నభాకు మళ్లీ క్రేజ్ వస్తుందా.. లేదంటే మరో గ్లామర్ గెస్ట్ గా మిగిలిపోతుందా అన్నది రిజల్ట్ తర్వాత తేలనుంది.



# ప్రభాస్ కు ఫిదా అయిపోయా
## మాళవిక మోహనన్

ఈ సినిమాను జీవితాంతం గుర్తుంచుకుంటానన్న మాళవిక
కేరళ భామ మాళవిక మోహనన్ దక్షిణాదిన హీరోయిన్ గా మంచి గుర్తింపును తెచ్చుకుంది. 2013లో మలయాళ సినిమా 'పెట్టం పోలె'తో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన మాళవిక... మలయాళం, తెలుగు, తమిళం, కన్నడ, హిందీ భాషల్లో నటించింది. ప్రస్తుతం తెలుగులో ప్రభాస్ కు జోడీగా 'ది రాజాసాబ్' సినిమాలో నటిస్తోంది. దీనికి తోడు 'సర్దార్ 2' అనే తమిళ సినిమా చేస్తోంది.
తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాళవిక మాట్లాడుతూ ప్రభాస్ పై ప్రశంసల వర్షం కురిపించింది. ప్రభాస్ మంచితనం, సహృదయతకు ఫిదా అయిపోయానని చెప్పింది. ప్రభాస్ వంటి గొప్ప వ్యక్తితో నటించడాన్ని అదృష్టంగా భావిస్తున్నానని తెలిపింది. ఈ సినిమాలో ఛాన్స్ రావడాన్ని లక్కీగా భావిస్తున్నానని... ప్రభాస్ తో స్క్రీన్ షేర్ చేసుకోవడానికి మించిన ఆనందం ఏముంటుందని సంతోషం వ్యక్తం చేసింది. ఈ సినిమాను జీవితాంతం గుర్తుంచుకుంటానని చెప్పారు. మరోవైపు హారర్ కామెడీ థ్రిల్లర్ గా 'ది రాజా సాబ్' తెరకెక్కుతోంది.

# బాలీవుడ్ నిర్మాతలు తెలుగు చిత్ర పరిశ్రమను చూసి నేర్చుకోవాలి
## : సన్నీ డియోల్




ప్రముఖ బాలీవుడ్ నటుడు సన్నీడియోల్ టాలీవుడ్‌లో స్థిరపడాలని ఆసక్తిగా ఉన్నట్లు తెలిపారు. దక్షిణాది చిత్ర పరిశ్రమలో నటీనటులను గౌరవించే విధానం తనను ఎంతగానో ఆకట్టుకుందని అన్నారు. సన్నీ డియోల్... టాలీవుడ్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని దర్శకత్వంలో 'జాట్' చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ చిత్ర ప్రమోషన్ ఈవెంట్ లో సన్నీడియోల్ మాట్లాడుతూ, టాలీవుడ్ నిర్మాతల నుంచి బాలీవుడ్ నిర్మాతలు ఎన్నో విషయాలు నేర్చుకోవాలని సూచించారు. దక్షిణాదిలో నటీనటులను గౌరవించే విధానం, సినిమా నిర్మాణంలో వారికున్న స్పష్టత బాలీవుడ్‌కు ఆదర్శనీయమని ఆయన అభిప్రాయపడ్డారు. టాలీవుడ్‌తో కలిసి పనిచేయడం తనకు ఎంతో నచ్చిందని, భవిష్యత్తులో మరిన్ని దక్షిణాది చిత్రాల్లో నటించాలని ఉందని సన్నీడియోల్ అన్నారు. ఒకప్పుడు బాలీవుడ్‌లో దర్శకులు చెప్పినట్లు నిర్మాతలు చేసేవారని, కానీ ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయని, కమర్షియల్ అంశాలకే ప్రాధాన్యతనిస్తుండటంతో ప్రేక్షకులు బాలీవుడ్ సినిమాలపై ఆసక్తి కోల్పోయారని ఆయన విశ్లేషించారు. సన్నీడియోల్ నటిస్తున్న 'జాట్' చిత్రంలో సయామీ ఖేర్, రెజీనా కథానాయికలుగా నటిస్తున్నారు. రణదీప్ హుడా, వినీత్ కుమార్ సింగ్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రం ఏప్రిల్ 10న విడుదల కానుంది.

# పవన్‌కళ్యాణ్ గురువు కన్నుమూత
# : హుసైనికి పవన్ నివాళి

%చెన్నై: ప్రముఖ సినీ నటుడు, కరాటే మాస్టర్ షిహాన్ హుసైని(60) మంగళవారం తుదిశ్వాస విడిచారు. ఏపి ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌కు ఆయన మార్షల్ ఆర్ట్స్‌లో ఆయన శిక్షణ ఇచ్చారు. అయితే తన గురువు మృతికి పవన్‌కళ్యాణ్ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వద్ద శిక్షణ తీసుకున్న రోజులను పవన్ గుర్తు చేసుకున్నారు. మార్షల్ ఆర్ట్స్, ఆర్చరీ శిక్షకులు షిహాన్ హుసైని తుది శ్వాస విడిచారని తెలిసి తీవ్ర ఆవేదనకు గురయ్యానని పవన్ అన్నారు. ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారని నాలుగు రోజుల క్రితమే తెలిసిందని.. విదేశాలకు పంపించి వైద్యం అందించేందుకు ఏర్పాట్లు చేస్తానని చెప్పినట్లు పవన్



పేర్కొన్నారు. ఆయన్ని కలిసేందుకు ఈ నెల 29న వెళ్లాలని అనుకున్నానని.. కానీ ఈలోపే ఇలా జరిగిపోయిందని బాధపడ్డారు.
తనకు ఎంతో నియమ నిబంధనలతో శిక్షణ ఇచ్చారని గుర్తు చేసుకున్నారు. తొలుత శిక్షణ ఇచ్చేందుకు హుసైని ఒప్పుకోలేదని.. ఎంతో బతిమాలితే ఒప్పుకున్నారనే విషయాన్ని వెల్లడించారు. తెల్లవారుజామునే వెళ్లి.. సాయంత్రం వరకూ అక్కడ శిక్షణ పొంది బ్లాక్‌బెల్ట్ సాధించినట్లు పేర్కొన్నారు. ఇంకా ఎంతో స్ఫూర్తిదాయక ప్రసంగాలు చేసేవారిని అన్నారు. ఆయన బహుముఖ ప్రజ్ఞాశాలి అని కొనియాడారు. మరణానంతరం ఆయన దేహాన్ని మెడికల్ కాలేజీకి ఇవ్వడం ఆయన ఆలోచన దృక్పథాన్ని వెల్లడించిందన్నారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.




# నా కెరీర్‌లో బెస్ట్ మూవీ 'రాబిన్‌హుడ్'



%హీరో నితిన్, హీరోయిన్ శ్రీలీల జంటగా వెంకీ కుడుముల దర్శకత్వంలో తెరకెక్కిన మూవీ రాబిన్‌హుడ్. మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రం విడుదలకు సిద్ధమైంది. ఈ సందర్భంగా డైరెక్టర్ వెంకీ కుడుముల విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ "నేను హీరోని బట్టి కథ రాస్తాను. రాబిన్‌హుడ్ ఐడియా ముందే వుంది. నితిన్‌తో ఫిక్స్ అయ్యాక ఆయనకి తగ్గట్టుగా కథని మలిచాను. రాబిన్‌హుడ్ జర్నీ వండర్‌ఫుల్‌గా జరిగింది. ఇందులో హీరో శారీరక బలం కంటే మానసిక బలం గొప్పదని నమ్మే వ్యక్తి. సినిమాల్లో ఫస్ట్ 20 నిమిషాలు హీరో క్యారెక్టర్‌ను పరిచయం చేయడానికి రకరకాల గెటప్స్ అలరిస్తాయి. 20 నిమిషాల తర్వాత కథ మారిపోతుంది. చాలా డిఫరెంట్ గా ఉంటుంది. ఈ సినిమా నితిన్ కెరీర్‌లో, నా కెరీర్‌లో బెస్ట్ మూవీ అవుతుందని నమ్మకం ఉంది. -ఇందులో ఒక క్యామియో రోల్ ఇంటర్నేషనల్ స్టార్ చేస్తే బాగుంటుందని అనుకున్నాను. నిర్మాతలు ఎవరని అడిగినప్పుడు డేవిడ్ వార్నర్ అని చెప్పాను. నిర్మాత రవి చాలా సీరియస్‌గా ప్రయత్నించి వార్నర్‌ని ఢిల్లీలో కలిసే ఏర్పాటుచేశారు. ఆయన కథ విని ఈ సినిమాకు వెంటనే ఓకే చెప్పారు. ఇందులో శ్రీలీల క్యారెక్టర్ చాలా ఫన్నీగా ఉంటుంది. ఆ క్యారెక్టర్‌లో చాలా ఎంటర్‌టైన్‌మెంట్ ఉంటుంది. -ప్రొడ్యూసర్స్ మొదట పుష్ప సినిమాలో కేతికతో ఒక స్పెషల్ నెంబర్ చేయాలని అనుకున్నారు. కానీ అప్పుడు కుదరలేదు. ఈ సినిమాలో ఆ అవకాశం ఉన్నప్పుడు కేతిక అయితే బాగుంటుందని అనుకుని ఈ సాంగ్ చేయించాం. -ఇక భవిష్యత్తులో తప్పకుండా చిరంజీవితో సినిమా చేస్తాను"అని అన్నారు